షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 340 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 27 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 340 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 27 October 2024 PAGES : 8 PRICE : 5/-



### మహారాష్ట్ర ఎన్నికలల్లో

## బీజేపీ స్టార్ క్యాంపెయినర్లు

- మోదీ, షాతో సహా 40 మందిని ప్రకటించిన బీజేపీ
- మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్న విషయం తెలిసిందే.
- నవంబర్ 20న ఎన్నికలు.. 23న ఫలితాలు వెల్లడి
- ఎన్డీఏ, ఇండియా కూటములు ఈ ఎన్నికలు అతి పెద్ద సవాల్

### తప్పు చేసిన వారిని

# ఉపేక్షించేది లేదు



- సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలోకి వైసీపీ నేతలు చొరబడ్డారు
- ఎక్కడ ఇసుక దందా జరుగుతున్నా తిరుగుబాటు చేయండి
- మద్యం ఎమ్మార్పీ ధరపై ఒక్క రూపాయి కూడా ఎక్కువ చెల్లించవద్దు
- చాలా వ్యవస్థలను గాడిలో పెట్టాం
- "నేను 1995 సీఎంనే.. కానీ 2014 సీఎంను కాదు
- ఈసారి ఖచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా.

**అమరావతి**

కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా వైసీపీ నేతలు కుట్ర పన్నుతున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలోకి వైసీపీ నేతలు చొరబడ్డారని విమర్శించారు. ఎక్కడ ఇసుక దందా జరుగుతున్నా తిరుగుబాటు చేయండి, తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. మద్యం ఎమ్మార్పీ ధరపై ఒక్క రూపాయి కూడా ఎక్కువ చెల్లించవద్దని మందుబాబులను కోరారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీపై, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీతో కలిపి రూ.97 లు అయ్యే సినరేజ్ ఛార్జీకి రూ.35లకే టెండర్ వేస్తామంటూ వైసీపీ - మిగతా3లో



### జగన్ కుటుంబ వివాదంలో

## టీడీపీ జోక్యం చేసుకోదు

- తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్ క్యారెక్టర్ ఎంటో దేశమంతా అర్థమైంది
- తల్లికి, కుమారుడికి మధ్య ఆస్తుల ఎంఓయూ ఉంటుందని దేశంలో తొలిసారిగా తెలిసింది
- సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు
- మంత్రి నిమ్మల రామానాయుడు

**రాజమండ్రి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ వివాదంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం టీడీపీకి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్ క్యారెక్టర్ ఎంటో దేశమంతా అర్థమైందని అన్నారు. తల్లికి, - మిగతా3లో

## 2047 నాటికి వికసిత్ ఏపీ సాధనకు అహర్నిశలు కృషి

- శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి లోకేష్
- ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ): పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరానికి శనివారం చేరుకున్న మంత్రికి అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు - మిగతా3లో





## అందరూ మస్క్ వైపు చూస్తున్నారు

- ఎలాన్ మస్క్‌పై ఇస్రో చైర్మన్ సోమనాథ్ ప్రశంసలు
- ఎలాన్ మస్క్ కృషి వల్ల అంతరిక్ష రంగం అందర్నీ ఆకర్షిస్తోందన్న సోమనాథ్
- మస్క్ అద్భుతమైన పని చేస్తున్న గొప్ప వ్యక్తి అన్న ఇస్రో చైర్మన్
- మస్క్ నుంచి మనమంతా ప్రేరణ పొందామన్న సోమనాథ్



## చంద్రబాబు, బాలకృష్ణవి అన్‌స్టాపబుల్ అబద్ధాలు

- బావ, బామ్మర్దిలిద్దరూ అలవాటుగా అబద్ధమాడారు
- సానుభూతి, ప్రచారం కోసం ఇద్దరు నాటకాలు ఆడారు
- రాష్ట్రప్రజలపై రూ. 6వేల కోట్ల భారాన్ని నవంబర్ 1 నుంచి మోపనున్నారు
- నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి
- పంటల ఉచిత బీమాను ఎత్తేసి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు



2

### సుబ్బారెడ్డి... జగన్ మోచేతి

## నీళ్లు తాగే వ్యక్తి

- మీడియా ముందు వైఎస్ షర్మిల కన్నీరు..
- నేను చెబుతున్నది నిజమని బిడ్డలపై ప్రమాణం చేస్తా
- జగన్-షర్మిల ఆస్తుల వివాదంలో సుబ్బారెడ్డి వ్యాఖ్యలు
- జగన్ ఆస్తిలో షర్మిలకు భాగం ఉంటే షర్మిల కూడా జైలుకెళ్లి ఉండేదని వెల్లడి
- సుబ్బారెడ్డి తన బిడ్డలు, మనవలపై ప్రమాణం చేయాలన్న షర్మిల

**అమరావతి**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో జరుగుతున్న ఆస్తుల తగాదాపై వైఎస్ షర్మిల మరోసారి మీడియాకు వివరించారు. ఆస్తుల పంపకం విషయంలో నేను చెబుతున్నది నిజమని బిడ్డలపై ప్రమాణం చేస్తానని నిన్నచెప్పిన విషయాలన్నీ నిజమని వైవీ సుబ్బారెడ్డి ప్రమాణం చేయగలరా అంటూ ప్రశ్నించారు. ఒక దశలో ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు ఇవ్వాలని ఉందా. ఆస్తులు నావైతే నేను కూడా జైలుకు వెళ్లాలి కదా అంటూ సుబ్బారెడ్డి లేవనెత్తిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆస్తులు భారతికి చెందినవైతే ఆమె కూడా జైలుకు వెళ్లాలి కదా అంటూ ఎదురు ప్రశ్నించారు. విజయమ్మను కోర్టుకు లాగారంటే దానికి కారణం ఎవరు. సొంత కుమారుడే తల్లిని కోర్టుకు లాగడం దారుణం కాదా - మిగతా3లో




### 'ఇండియా' కూటమి మద్దతుగా కేజ్రీవాల్ ప్రచారం

- పోటీలో లేని ఆప్... "ఆమ్ ఆద్మీ పార్టీ" కీలక నిర్ణయం
- ఆప్ కార్యకర్తలు ఉన్న చోట్ల, ఎలాంటి వివాదాలు లేనటువంటి ఎంవీఏ అభ్యర్థుల తరపున ప్రచారం
- కేజ్రీవాల్‌తో పాటు పలువురు ఆప్ సీనియర్ నేతలు కూడా మహా వికాస్ అఘాడి తరపున ప్రచారంలో పాల్గొంటారు

# ధరల నియంత్రణపై ప్రభుత్వం కీలక నిర్ణయం

- ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై మంత్రుల కమిటీ ఏర్పాటు
- నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకస్మికంగా ఎందుకు పెరుగుతున్నాయన్న అంశంపై అధ్యయనం
- నిత్యావసరాలు, కూరగాయల ధరల తగ్గింపునకు చేపట్టాల్సిన చర్యలపైనా సిఫార్సులు చేయాలని కమిటీకి ప్రభుత్వం సూచన
- ఉత్పత్తి, సప్లై, డిమాండ్ , ధరలకు సంబంధించిన అంశాలు, పంటల తీరు, ఎగుమతులు, దిగుమతులపై కూడా అధ్యయనం చేయాల్సిందిగా ఆదేశం

**అమరావతి**

ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై మంత్రుల కమిటీని సర్కార్ ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో మంత్రుల కమిటీ ఏర్పాటైంది. కమిటీలో సభ్యులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ ఎక్స్ఆఫీషియో కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకస్మికంగా ఎందుకు పెరుగుతున్నాయన్న అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. నిత్యావసరాలు, కూరగాయల ధరల తగ్గింపునకు చేపట్టాల్సిన చర్యలపైనా సిఫార్సులు చేయాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఉత్పత్తి, సప్లై, - మిగతా3లో

# సుబ్బారెడ్డి... జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి

-మొదటిపేజీ తరువాయి

అని నిలదీశారు. జగన్ కోసం రెండు ఎన్నికల్లో పాదయాత్ర చేశానని, నా మేలు కోసం ఆయన ఏమైనా చేశారా ? ఐదేళ్లపాటు ఎంవోయూ పత్రాలు నా వద్దే ఉన్నాయని వెల్లడించారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఆ ఎంవోయూ నేను వాడుకోలేదని , వైఎస్ కుటుంబం గురించి చెడ్డగా చెప్పుకుంటారనే ఎంవోయూపై మాట్లాడలేదని అన్నారు. సుబ్బారెడ్డి ఆలోచించి మాట్లాడాల్సిందని పేర్కొన్నారు. ఈ గొడవలు ప్రతి ఇంట్లో ఉంటాయని అంటున్నారు. కన్నతల్లిని కోర్టుకు లాగడం ఘర్ ఘర్‌కీ కహానీ ఎలా అవుతుందని అన్నారు. జగన్ లాంటి వ్యక్తి నాయకుడో, శాడిస్టో వైసీపీ శ్రేణులు ఆలోచించాలని షర్మిల కోరారు. జగన్–షర్మిల ఆస్తుల వివాదంపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... టీడీపీ కుట్రలో షర్మిల పావుగా మారిందని అనడం తెలిసిందే. జగన్ కు సంబంధించిన ఆస్తుల్లో షర్మిలకు కూడా వాటాలు ఉన్నది నిజమే అయితే, ఈడీ షర్మిలపై కూడా కేసులు పెట్టేది కదా... అని వైవీ వ్యాఖ్యానించారు. సరస్వతి సిమెంట్స్ ఆస్తులు ఈడీ అటాచ్ మెంట్ లో ఉన్నాయని, అలాంటి ఆస్తుల కోసం షర్మిల పోరాడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆస్తుల విషయంలో ఇప్పటివరకు జగన్ ఒక్కరే జైలుకెళ్లారని, మరి ఆ ఆస్తులపై షర్మిలకు కూడా హక్కు ఉంటే ఆమె కూడా జైలుకు వెళ్లేవారని వైవీ సుబ్బారెడ్డి వివరించారు. వైవీ సుబ్బారెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రెస్ మీట్లో ఘాటుగా స్పందించారు.



"సుబ్బారెడ్డి గారు ఎవరు...? సుబ్బారెడ్డి గారు జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి. జగన్ పదవులు ఇస్తే ఆ పదవులు అనుభవిస్తున్నారు. సుబ్బారెడ్డి కుటుంబం రాజకీయంగానే కాదు, ఆర్థికంగానూ లబ్ధి పొందింది. జగన్ సీఎంగా ఉన్న సమయంలో సుబ్బారెడ్డి, ఆయన కొడుకు ఆర్థికంగా లాభపడ్డారు. మరి సుబ్బారెడ్డి గారు ఇలా కాక ఇంకెలా మాట్లాడతారు? సుబ్బారెడ్డి గారు మాత్రమే కాదు... రేపు విజయసాయిరెడ్డి కూడా ఇలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే, సాయిరెడ్డి కూడా వాళ్ల టీమ్ లోనే ఉన్నారు... వాళ్ల మోచేతి కిందే ఉన్నారు. అందుకే ఆయన మాట్లాడినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఇద్దరూ కూడా జగన్ పక్షాన ఉన్నారని తెలిసి కూడా... నిన్న నేను రాసిన లేఖలో ఆ ఇద్దరి పేర్లను ఎందుకు ప్రస్తావించానంటే... వాళ్లలో ఇంకా ఏమైనా నిజాయతీ మిగిలుందా అని చూశాను. ప్రజలకు, ముఖ్యంగా అమ్మకు కూడా వాళ్ల గురించి తెలియాలి అనుకున్నాను.

వీళ్లిద్దరికీ నిజాలన్నీ తెలుసు. వీళ్లకు రాజశేఖర్ రెడ్డి గురించి మొత్తం తెలుసు. రాజశేఖర్ రెడ్డి మనోభావాలు, ఆయన ఆశయాలు అన్నీ తెలుసు. అయినా కూడా ఇంత దిగజారి మాట్లాడుతున్నారు. వాళ్ల నిజస్వరూపం బట్టబయలు కావాలనే లేఖలో వాళ్ల పేర్లను చేర్చాను. ముఖ్యంగా, అమ్మకు అర్థం కావాలని వాళ్ల పేర్లు రాశాను. నా విషయానికొస్తే... నేను చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి గారు కూడా ఆయన చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలరా? భారతి సిమెంట్స్ అయితేనేమి, సాక్షి అయితేనేమి... ఇలాంటి ఆస్తులన్నింటిలో నలుగురి బిడ్డలకు (జగన్ ఇద్దరు పిల్లలు, షర్మిల ఇద్దరు పిల్లలకు) సమాన వాటా ఉండాలన్నది రాజశేఖర్ రెడ్డి గారి నిర్ణయం. ఇది నిజమని ఇవాళ నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు చనిపోక ముందు... పాప (షర్మిల) పేరు మీదకు ఇంకా ఆస్తులు బదలాయించలేదా? అని జగనన్నను అడిగారు. అందుకు జగనన్న... డోంట్ వర్రీ డాడ్... పాప మేలు కోరే వాళ్లలో నేను ముందు ఉంటాను అన్నాడు. ఇది నిజమని నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా. మరి నిన్న తాను చెప్పిన విషయాలన్నీ సుబ్బారెడ్డి గారు కూడా తన బిడ్డల మీద, మనవల మీద ప్రమాణం చేసి చెప్పగలరా?" అని షర్మిల నిలదీశారు.

# షర్మిల చదివేది ఆయన స్క్రిప్టే..

కడప, అక్టోబర్ 26: వైఎస్సార్ కుటుంబంలో ఆస్తి పంపకాల ఇష్యూ ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆస్తి పంపకాలకు సంబంధించి జగన్‌ను ఉద్దేశించి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో షర్మిల వ్యాఖ్యలపై వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా షర్మిలపై పెద్దిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు స్క్రిప్ట్ నే షర్మిల చదువుతున్నారని.. ఇవన్నీ ఎన్నికల ముందు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. ఆమె కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆడుతున్న ఆటలో షర్మిల బంతిగా మారారన్నారు. పార్టీ బలోపేతం కన్నా జగన్‌ను రాజకీయంగా దెబ్బ తీయడమే లక్ష్యంగా షర్మిల భావిస్తున్నారని విమర్శించారు. జగన్ విద్యుత్ శాఖతో మీటింగ్ జరిగితే ఛార్జీల పెంపు కోసమే అంటూ లీకులు ఇచ్చేవారన్నారు. కరెంటు ఛార్జీలు పెంచడం కోసమే మీటింగ్ అని చెబుతారంటూ మండిపడ్డారు. జగన్ తప్పిదం వల్లే ఛార్జీలు పెంచాల్సి వచ్చిందని కూడా అంటారన్నారు. విషపూరిత ధోరణిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. రాష్టంలో ఏం జరిగినా దానికి జగనే కారణమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అన్న చంద్రబాబు.. రైతుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విరుచుకుపడ్డారు.



### మళ్లీ ఆస్తులు కోరడం సరికాదు: సతీష్

వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రతికుండగానే జగన్, షర్మిలకు సమానంగా ఆస్తి పంపకాలు చేశారని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి అన్నారు. జగన్‌కు బెంగుళూరులో ఇళ్ళు ఉందని షర్మిలకు హైదరాబాద్ లోటస్ పాండ్ ఇళ్ళు ఇచ్చారని తెలిపారు. వివాహం అయిన తర్వాత షర్మిల వాటాలు తీసుకొని మళ్ళీ ఆస్తులు కోరడం సమంజసం కాదన్నారు. జగన్ సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందారని తెలిపారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు తండ్రికి దూరంగా ఉంటూ బెంగుళూరులో వ్యాపారం చేసుకున్నారన్నారు. రఘురాం సిమెంట్‌ను కొనుగోలు చేసి భారతి సిమెంట్స్‌ను ఏర్పాటు చేసుకున్నారన్నారు. షర్మిల ఆస్తుల్లో జగన్ వాటా అడగలేదని.. చెల్లి కోసం జగన్ సొంత ఆస్తుల్లో కూడా వాటా ఇచ్చారన్నారు. ఈడీ అటాచ్ చేసిన ఆస్తులు షర్మిల ట్రాన్స్ఫర్ చేసుకున్నా రని సతీష్ రెడ్డి వెల్లడించారు. కాగా.. ఇటీవల వైఎస్ అభిమానులకు షర్మిల బహిరంగ లేఖ రాసిన విషయం తెలిసిందే. కొద్దిరోజులుగా వైఎస్ కుటుంబ ఆస్తుల గొడవల నేపథ్యంలో షర్మిలను నిందిస్తూ సాక్షిలో గత వారం ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనాన్ని ఖండించడంతో పాటు వాస్తవాలు తెలియాలంటూ వైఎస్ అభిమానులకు షర్మిల లేఖ రాశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్థాపించిన అన్ని వ్యాపారాలూ కుటుంబ వ్యాపారాలేనని, అందులో తన నలుగురు మనవలు, మనవరాళ్లకు సమానవాటా ఉండాలన్నది ఆయన ఆదేశమని తెలిపారు. అమ్మ కూడా కనీసం వెయ్యిసార్లు ఇదే విషయం చెప్పారని అన్నారు. వ్యాపారాలకు, ఆస్తులకు తన సోదరుడు జగన్ గార్డియన్ మాత్రమే అని తెలిపారు. ఆస్తులు ఎగ్గొట్టడానికి కన్న కొడుకే కేసులు పెట్టి కోర్టుకు లాగడంతో తన తల్లి విజయలక్ష్మి క్షోభకు గురవుతున్నారని షర్మిల లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.

# శారదా పీఠం..అక్రమాల పుట్ట

**విశాఖపట్టణం:** శారదాపీఠం.. పేరుకే పీఠం కానీ వివాదాల పుట్ట అనే విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే పీఠం చెప్పేదొకటి, తీరా చేసేది ఇంకొకటి. ఒక్కో ప్రభుత్వం వచ్చినప్పుడు ఒక్కో రకంగా ఉంటూ వత్తాసు పలకడం, సర్కారు కేటాయించిన భూములను వాణిజ్యపరంగా వాడుకోవడం పరిపాటిగా వస్తోంది. కాంగ్రెస్ హయాంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైసీపీ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడిగిందే తడవుగా, అది ఏదైనా సరే ఇష్టానుసారం ఇచ్చేశారని ఆరోపణలు కోకొల్లలు. 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత శారదాపీఠానికి వరుస షాక్‌లు ఇస్తోంది. అటు విశాఖపట్నంలో, ఇటు తిరుమలలో కేటాయించిన భూములను రద్దు చేస్తూ సర్కారు కీలక నిర్ణయాలు తీసుకున్నది. వివాదాస్పద పీఠాధిపతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి ఈ మధ్య అన్నీ ఎదురుదెబ్బలే తగులుతున్నాయి. వైసీపీ హయాంలో వైఎస్ జగన్ ఇచ్చిన భూములన్నింటినీ తిరిగి తీసుకునే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. స్వాధీనం చేసుకున్న ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం వాడేందుకు ప్రయత్నాలు చేస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో భీమిలి మండలం కొత్తవలసలో ఎకరం లక్ష రూపాయిల చొప్పున 15 ఎకరాలు కేటాయించింది. అయితే మార్కెట్‌లో ఎకరం రూ. 15 కోట్ల వరకూ ఉంది. అంటే రూ. 225 కోట్ల విలువైన స్థలాన్ని కేవలం రూ. 15 లక్షలకే ధారాదత్తం చేసింది. పీఠానికి ఆదాయాన్ని పెంచుకోవడం కోసం భూములను వాడుకోవాలన్న దురుద్దేశాన్ని నేటి ప్రభుత్వం గ్రహించింది. వివాదానికి దారి తీసిన ఈ కేటాయింపులను రద్దు చేయాలని ఇటీవల కేబినెట్ భేటీలో నిర్ణయించింది. తిరుమలలోని గోగర్భం డ్యామ్ వద్ద కూడా పీఠానికి 5వేల చదరపు అడుగుల భూములను 30 ఏళ్ల పాటు ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. అయితే దీన్ని అడ్డంపెట్టుకుని భారీగా అక్రమ నిర్మాణాలు సాగించింది. ఇదంతా వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2005 ఫిబ్రవరి జరిగిన కథ. అప్పట్లో దేవస్థానం భూములను ఆక్రమించి మరీ నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. వైఎస్ జగన్ సీఎం అయ్యాక మరింత రెచ్చిపోయిన మరిన్ని అక్రమాలకు తెరలేపింది పీఠం. అదనపు నిర్మాణాలకు టీటీడీ నుంచి అనుమతి పొంది మరీ నిర్మాణాలు చేపట్టింది. ఇలా మొత్తంగా 1851.06 చ.మీ. మేర నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లు టీటీడీ అధికారులు తేల్చారు. నిబంధనలు అతిక్రమించినా సరే శారదాపీఠం నుంచి కేవలం వివరణ మాత్రం తీసుకొని సైలెంట్ అయ్యింది ప్రభుత్వం. దీనికి తోడు హిందూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు పీఠం పనిచేస్తోందని, ఆ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తూ 2023లో టీటీడీ తీర్మానం చేసి మరీ ప్రభుత్వానికి పంపింది. నాటి నుంచి నిన్న మొన్నటి వరకూ అక్రమాలు కొనసాగుతూనే వచ్చాయి. ఈ విషయాలన్నీ గమనించిన ప్రభుత్వం శారదాపీఠం అక్రమాలపై దృష్టి సారించింది. తిరుమలలో విశాఖ శారదా పీఠం నిర్వాహకులు అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించారని, ఈ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీటీడీనీ ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు అనుమతులు రద్దు చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవోను ఆదేశించింది. అంతేకాదు భవిష్యత్‌లో ఈ తరహా భూ కేటాయింపులు, భవనాల నిర్మాణానికి సంబంధించిన అంశాల తీర్మానాల కంటే ముందుగా ప్రభుత్వ పరిశీలనకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. అయితే ఈ అక్రమ నిర్మాణాలు ఏమవుతాయి? కూల్చివేతలు ఉంటాయా? లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందా? అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అటు భిమిలిలో కేటాయించిన భూములను ప్రభుత్వం ఏం చేయబోతోందనే దానిపై కూడా ఎలాంటి స్పష్టత రాలేదు. జనసేన నేత కిరణ్ రాయల్ తిరుమలలోని పీఠం భూములు, నిర్మాణాలను పరిశీలించారు. తిరుమలలో ప్రతి గజం ఆ శ్రీవారిదేనని, స్వామీజీలు, బాబాజీలు దోచుకుంటాం అంటే కుదరదని ఆయన హెచ్చరించారు. భక్తి పేరిట తిరుమల, వైజాగ్‌లో కోట్ల రూపాయిలు విలువ చేసే భూములను కాజేశారని ఆరోపించారు. ఈ నిర్మాణాలను కూల్చేస్తే రానున్న రోజుల్లో మరొకరు ఇలాంటి కట్టడాలు చేయాలంటే భయం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఈ నిర్మాణాల వ్యవహారం కోర్టుల పరిధిలో ఉండటంతో తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని కచ్చితంగా కూల్చివేతలు ఉంటాయని కూటమి నేతలు చెబుతున్నారు.



## తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు..

-మొదటిపేజీ తరువాయి



నేతలు వచ్చారని అన్నారు. ఇసుక కొరత సృష్టించి బ్లాక్‌మార్కెటింగ్ చేసి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే అతి తక్కువ ధరకు టెండర్లు వేశారని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా, ఉచిత ఇసుక స్ఫూర్తి దెబ్బతినకూడదనే సినరేజ్ ఛార్జీలు, జీఎస్టీ కూడా ఎత్తి వేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### చాలా వ్యవస్థలను గాడిలో పెట్టాం

"నేను 1995 సీఎంనే.. కానీ 2014 సీఎంను కాదు. ఈసారి ఖచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా. విశ్వాసనీయతను నిలబెట్టుకుంటూ రాజకీయ ముసుగులో తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు. ముఖ్యమంత్రి అయ్యాక పార్టీ వ్యవహారాలు పట్టించుకోవట్లేదని కేడర్ నుంచి వస్తున్న విమర్శలు అర్థం చేసుకోగలను. జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ రూ.10లక్షల కోట్లకు పైగా అప్పు భారం మోస్తున్నామనే విషయం గ్రహించాలి. మనం ఓ విషవలయంలో ఉన్నామని గుర్తించాలి. దీనిని పరిష్కరించేందుకు కొంత సమయం అవసరం. ఇప్పటికే చాలా వ్యవస్థలను గాడిలో పెట్టాం. మొన్నటి ఎన్నికల్లో రాక్షసుడితో యుద్ధం చేశాం. వైసీపీ నేతల వల్ల నష్టపోయిన కార్యకర్తలను ఆదుకుంటూనే, ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చాలి. ఏపీలో ఎక్కడ ఇసుక దందా జరుగుతున్నా తిరుగుబాటు చేయండి. నేను అండగా ఉంటా. జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన తప్పుడు కేసులకు చట్ట పద్ధతిలోనే పరిష్కరిస్తా. ఎవ్వరూ తొందరపడొద్దు. ఎక్కువ అంచనాలు పెట్టేసుకుని ఎవ్వరూ నిరుత్సాహపడొద్దు. రాజకీయాల్లో ఎన్ని మార్పులు, సంస్కరణలు వచ్చినా, మూల సిద్ధాంతం ప్రజాసేవని మరవద్దు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## 2047 నాటికి వికసిత్ ఏపీ సాధనకు అహర్నిశలు కృషి

-మొదటిపేజీ తరువాయి

ఘన స్వాగతం పలికారు. భారత దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ హైటెక్ సిటీ పేరు చెప్పగానే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 పేరుతో ఐటీ రంగం సాధించబోయే అభివద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ శ్రమిస్తున్నారని అక్కడి వారు పేర్కొన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కి స్వాగతం పలికేందుకు టీడీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. నవంబర్ 1వ తేదీ వరకు మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటిస్తారు. ఈనెల 29న లాస్ వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ' 9వ సదస్సుకు హాజరు కానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారు. ఎన్నారై టీడీపీ యూఎస్ఏ కో ఆర్డినేటర్ జయరాం కోమటి, ఎన్నారై టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ సాగర్ దొడ్డపనేని, స్థానిక టీడీపీ నేతలు శశి దొప్పలపూడి, శ్రీకాంత్ దొడ్డపనేని, టీడీపీ జోనల్ ఇన్ చార్జి రవి మందలపు, ఐటి సర్వ్ ప్రతినిధులు వినోద్ ఉప్పు, సతీష్ మందువ, సురేష్ మానుకొండ ఎయిర్ పోర్టులో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు.

## చంద్రబాబు, బాలకృష్ణవి అన్‌స్టాపబుల్ అబద్ధాలు

**అమరావతి :** ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌గా అబద్ధాలు ఆడారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆరోపించారు. శనివారం తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బావ, బామ్మర్దిలిద్దరూ అలవాటుగా అబద్ధమాడారని విమర్శించారు. సానుభూతి, ప్రచారం కోసం ఇద్దరు నాటకాలు ఆడారని విమర్శించారు. ప్రజలను మోసం చేసి రాజకీయాలు చేయడమే వారి నైజమని ఆరోపించారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరిట రాష్ట్రప్రజలపై రూ. 6వేల కోట్ల భారాన్ని నవంబర్ 1 నుంచి మోపనున్నారని వెల్లడించారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని అన్నారు. పంటల ఉచిత బీమాను ఎత్తేసి వ్యవసాయాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో విద్యుత్ వాడకపోయినా బిల్లులు వసూలు చేసిన చరిత్ర చంద్రబాబుకు ఉందని ఆరోపించారు. హామీలిచ్చి తప్పించుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని విమర్శించారు. కడపలో ఏర్పాటుచేసిన సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో రైతు భరోసా ద్వారా రైతులకు అన్ని రకాల సౌకర్యాలు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం పంట బీమాను రైతులే కట్టుకోవాలని పేర్కొనడం దారుణమన్నారు.

## జగన్ కుటుంబ వివాదంలో టీడీపీ జోక్యం చేసుకోదు

-మొదటిపేజీ తరువాయి

కుమారుడికి మధ్య ఆస్తుల ఎంఓయూ ఉంటుందని దేశంలో తొలిసారిగా తెలిసిందని చెప్పారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఉచిత ఇసుక అమల్లో సమస్యలు గుర్తించామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లాలకు సంబంధించిన సమస్యలపై ఇవాళ(శనివారం) అధికారులతో సమావేశంలో చర్చించామని తెలిపారు. మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు మీడియా సమావేశంలో పాల్గొని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఓపెన్ ఇసుక రీచ్‌ల్లో వారం రోజుల్లో ఇసుక తవ్వకాలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించామని అన్నారు. వైసీపీ పాలనలో టన్ను ఇసుక రూ.625 ఉంటే ప్రస్తుతం టన్ను ఇసుక రూ. 215కే అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. రోడ్ల మరమ్మతులు మూడు నెలల్లోనే పూర్తి చేయాలని నిర్ణయించామని అన్నారు. ఇరిగేషన్ నిర్వహణ కోసం రూ. 980 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా రూ. 275 కోట్లు మాత్రమే ఇరిగేషన్ నిర్వహణ కోసం ఖర్చు చేశారని చెప్పారు. లిఫ్ట్ ఇరిగేషన్‌లకు పూర్వ వైభవం తీసుకువస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## ధరల నియంత్రణపై ప్రభుత్వం కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ , ధరలకు సంబంధించిన అంశాలు, పంటల తీరు, ఎగుమతులు, దిగుమతులపై కూడా అధ్యయనం చేయాల్సిందిగా ఆదేశించింది. వినియోగదారులకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు, కూరగాయలు లభించేలా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపింది. ధరలు నియంత్రణలోకి తెచ్చేందుకు అవసరమైన యంత్రాంగం రూపకల్పనకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఈ అంశాలపై ఓ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఆర్డర్స్ వేసింది. ధరలు పెరిగినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను అమలు చేసేలా శాశ్వత ప్రాతిపదికన ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసేందుకు సూచనలు ఇవ్వాలని వెల్లడించింది. ధరల పెరుగుదల , నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై అధికారుల కమిటీ ఇచ్చిన సిఫార్సులను అధ్యయనం చేయాలని సూచించింది. ఆహార పంటలు, నిత్యావసరాలకు సంబంధించి ఉత్పత్తి, సరఫరా, నిల్వలకు సంబంధించి దీర్ఘ, స్వల్పకాలిక ప్రణాళికల అమలుపైనా ప్రభుత్వం సిఫార్సులు కోరింది. ఉత్పత్తి, నిల్వల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా ఏడాది పొడవునా ధరల్ని నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యవసాయదారులు, మిల్లర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ , ఆహారధాన్యాలు, పప్పు దినుసులు, వంటనూనె డీలర్లు, ఎగుమతి, దిగుమతిదార్లతో సమావేశం కావాలని ఆదేశించింది. అధ్యయనం అనంతరం తదుపరి నిర్ణయం కోసం సమగ్ర నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీకి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 27.10.24
ఆదివారం



## రక్తదానం ప్రాణదానంతో సమానం

రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి

డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 26)

అన్ని దానాల్లోకల్లా రక్తదానం మహత్తర పుణ్యకార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పొదిలి అధికారులా...మజాకా...!

**పైసలల్లేనిదే పనులు జరగని పరిస్థితి**
**ఎమ్మెల్యే మాటలను అలుసుగా తీసుకుంటున్న వైనం**
**ముఖ్యమంత్రి మాటలను తూచా తప్పకుండా పాటిస్తున్న అధికారులు**
**పార్టీలు చూడకుండా డబ్బులిచ్చినోడికే పని**
**డబ్బుల్లేకుంటే అధికార పార్టీ అయినా గడప బయటే**
**ఇదీ ఎమ్మెల్యే దగ్గర మీ మాట జవదాటం అని చెప్పి సీట్లో కూర్చున్న అధికారుల వ్యవహారం**
**ఎమ్మెల్యే మేల్కోకుంటే ప్రజల్లో చులకన కావడం ఖాయం**







(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 25)

పొదిలి అధికారులా మజాకా అంటే అవునని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎందు కంటే పైసలు లేనిదే మన అధికారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదనే చర్చ పట్టణంలో జోరుగా సాగుతోంది. పట్టణంలో ప్రధాన కార్యాలయాలైన పోలీసు, రెవెన్యూ, మున్సిపాల్టీ కార్యాలయాల్లో లంచం లేనిదే పని కాని పరిస్థితి నెలకొందని ప్రజల్లో బలంగా చర్చ సాగుతోంది. వాస్తవానికి అన్ని శాఖల్లో అధికారుల మార్పు కొంత మేర జరిగింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కక్ష రాజకీయాలకు స్వస్తి చెప్పారు. ఎక్కడ కూడా ఎవరిని వేధించవద్దని ఒకటికి రెండు మార్లు ఎమ్మెల్యేలకు సూచనలు చేస్తున్నారు. మనల్ని ప్రజలు ఎన్నుకున్నారు కాబట్టి వారికి సేవ చేయండని చెబుతున్నారు. ఆ మాటలు ఎమ్మెల్యేలు తలకెక్కించుకున్నా అధికారులు మాత్రం ఎక్కించుకోలేదు. ఆయన మాటలకు వక్ర మార్గం వెతుక్కున్నారు. ముఖ్యమంత్రి పార్టీలకతీతంగా అందరికి సమ న్యాయం చేయమన్నారని ఉచిత సలహాలు ఇస్తూ వారు మాత్రం డబ్బులు ఎవరు ఇస్తే వారికే పనులు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ పాటికే నియోజకవర్గంలోని తర్లుపాడు తహశీల్దార్ రూ.500 ఇస్తే గాని సర్టిఫికేట్ మంజూరు చేయనని బాహాటంగా చెప్పిన కథనం ప్రజలందరికీ తెలిసిందే. ఇది ఒక్కటి బయట పడింది కాని, బయట పడని లంచాల పంచాయతీలు ఎన్నో జరుగుతున్నాయి. ప్రస్తుతం అధికార పార్టీ వారి కన్నా ప్రతి పక్ష పార్టీల నుంచి అధికారులు డబ్బులు లాగడం ప్రారంభించి టీడీపీకి చెందిన వారు కూడా డబ్బులు ఇస్తారు... వీరి వల్ల మాకు లభాం ఉందనుకుంటేనే అధికారులు వారిని గడపలు దాటనిస్తున్నారు. డబ్బులు లేని వాడు అధికారపార్టీ అయినా సరే వాడు గుమ్మం దాటేందుకు వీలు లేదని హుకుం జారీ చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొందరు ఘొల్లుమంటున్నారు. ప్రతి సారి ఎమ్మెల్యే వీడు మా పార్టీ నాయకుడు అని ఎక్కడా చెప్పడు. కాని పొదిలిలో మాత్రం అధికారులు ఎమ్మెల్యే చెబితేనే మీకు పని చేస్తామని చెబుతున్నారే కాని ఎమ్మెల్యే చెప్పినా కూడా ఆ పనులు చేస్తున్న దాఖలాలు కూడ తక్కువనే చెప్పవచ్చు. కొనకమిట్ల మండలంలో పలువురు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన కేసులో రాజీ చేసేందుకు సిద్ధమని, అయితే భారీ మొత్తంలో ఖర్చు అవుతుందని కొనకనమిట్ల పోలీసులు సదరు ఫోర్జరీ చేసిన వ్యక్తితో బేరసారాలు జరుపుతున్నట్లు మండలంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతుంది. పైగా ఆ పోలీస్ స్టేషన్‌లో అధికార పార్టీ కన్నా ప్రతిపక్ష పార్టీకే పనులు ఎక్కువగా సాగుతున్నాయనేది తెలుగుదేశంపార్టీ నేతల్లో సైతం చర్చ నడుస్తుంది. పొదిలిలో అసలు ఏ పార్టీ అధికారంలో ఉందో అనేది ఇక్కడి పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులకు కూడా తెలియని పరిస్థితి ఉంది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దగ్గర ఇక్కడకు వచ్చే సమయంలో అధికారులు తాము మీకు నచ్చినట్లుగా పని చేస్తామని, మీ మాట జవదాటమని భూటకపు మాటలు చెప్పి సీట్లో కూర్చున్న అనంతరం అధికారులు వారి అసలు రంగు బయటపెడుతున్నారు. ఎమ్మెల్యే వచ్చినపుడు లేదా వీరు ఎమ్మెల్యేను కలిసిన సమయంలో మాత్రం మీరు ఏ పని చెప్పినా చేస్తాం సార్ అంటారు. కాని ఎమ్మెల్యేనే స్వయంగా ఫోన్ చేసి చెప్పినా కూడా వాటికి వంద రూల్స్ అడ్డంగా ఉన్నట్లు చెబుతారు. ఇది ప్రధానంగా పోలీసుశాఖలో ఉన్నట్లు ప్రజలు, టీడీపీ నాయకులు చర్చించుకుంటున్నారు. మున్సిపాల్టీ కమిషనర్ కూడా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆక్రమణల తొలగింపు చేపట్టారు.

అయితే ఈ తొలగింపు ప్రక్రియలో ఎమ్మెల్యే స్వయంగా ఫోన్ చేసి ఆక్రమణల విషయంలో రాజీ పడవద్దని మున్సిపాల్టీ హద్దుల ప్రకారం తొలగించాలని సూచించారు. అయితే మూడు రోజులు ముచ్చటగా పెద్ద ఎత్తున ఆక్రమణలు తొలగించారు. ఆ తర్వాత వర్షాలు రావడం, ఇతరత్రా పనుల వలన జాప్యం జరగడంతో పట్టణంలో పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే కొందరి వైపే న్యాయం చేస్తున్నారని వారు చెబుతున్నారు. వాస్తవానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆక్రమణల విషయంలో ఎలాంటి తారతమ్యం చూడవద్దని మున్సిపల్ కమిషనర్‌కి స్పష్టం చేశారు. కానీ కమిషనర్ మరి ఎందుకు గత కొద్ది రోజులుగా మౌనంగా ఉన్నారో ఆయనకే తెలియాలి. పార్టీలతో సంబంధం లేకుండా మున్సిపాల్టీ స్థలాలు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న వ్యాపార సముదాయాల్ని ఇప్పటికైనా తొలగించకపోతే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పై ప్రజల్లో మరింత చెడ్డపేరు రావడం ఖాయం. మరి ఎమ్మెల్యే ఏరి కోరి తెచ్చుకున్న ఇటువంటి అధికారుల వల్ల ఆయనకు మంచి పేరు వస్తుందో లేక చెడ్డ పేరు వస్తుందో వేచి చూద్దాం మరి....

**ఎమ్మెల్యేగారు మేల్కొనండి....!** మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి త్వరగా మేల్కొనకపోతే అధికారుల చెప్పుడు మాటలతో మీ పై ప్రజలు పెట్టుకున్న నమ్మకం సన్నగిల్లడం ఖాయం. ఏరికోరి తెచ్చుకున్న అధికారులే ఇలా మిమ్మల్ని అలుసుగా చేసుకుని వారిష్టానుసారం వ్యవహరిస్తుండడం మీకు చెడ్డపేరు తెచ్చిపెట్టడం తథ్యం. వాస్తవానికి నియోజకవర్గంలో అధికారులు చాలా మంది ఎమ్మెల్యే మాటలను పెడచెవిన పెడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే అధికారుల పని తీరుపై దృష్టి సారించకపోతే రాబోయే రోజుల్లో మీకు మరింత చెడ్డపేరు రావడం ఖాయంగా కనిపిస్తోంది. మరి ఎమ్మెల్యే గారు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే....!!

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి**
**డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి**
**90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలు అందజేత**

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 26)



రైతు సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని, అందులో భాగంగానే జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా సన్న, చిన్నకారు రైతులకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలను అందిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం కొండపి నియోజక వర్గం,

4

## ఇంధన సర్దుబాటు చార్జీల పాపం జగన్ రెడ్డిదే

**జగన్ హయాంలోనే వసూళ్లకు అనుమతి కోరిన డిస్కంలు**
**వాయిదా వేస్తూ... కమిషన్ ముగిసే మూడు రోజుల ముందుగా వసూళ్లకు ఆదేశాలు**
**విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 26)

విద్యుత్ రంగంలో జగన్ రెడ్డి చేసిన పాపాలే నేడు రాష్ట్ర ప్రజల పాలిట ఉరితాళ్లు అయ్యాయని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా

## జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రజల మెడకు ఉరితాళ్లు



ప్రస్తుతం ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం పడుతోందని అన్నారు. ప్రజల సొమ్మును అప్పనంగా తన అస్మదీయులకు దోచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు గానూ గతంలో చేసిన పీపీఏలను జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే రద్దు చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తికి మారుపేరు అయిన ఏపీ జెన్కోని నిర్వీర్యం చేసి.. ప్రజావసరాల కోసం అనే పేరుతో యథేచ్ఛగా ప్రైవేటు వ్యక్తుల (తరువాయి 4లో...)

# పేదల నోట్లో మట్టి

**హెచ్చు మీరిపోతున్న రేషన్ తందా**
**విచ్చలవిడిగా పట్టుబడుతున్న రేషన్ బియ్యం**
**నక్కను చూసినో దల్ల వేటగాడు అన్న చందంగా రేషన్ మాఫియా**
**ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మితిమీరిన రేషన్ దందా**
**రేషన్ షాపులపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ**
**కార్డుదారుల నుండి కేజీ రేషన్ బియ్యం రూ.10లకు కొనుగోలు చేస్తున్న డీలర్లు**
**త్రిపురాంతకంలో పుట్టగొడుగుల్లా రేషన్ బియ్యం వ్యాపారులు**
**కొన్నేళ్లుగా చౌక దుకాణాలపై పర్యవేక్షణకు మొగ్గ చూపని సివిల్ సప్లై అధికారులు**

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, అక్టోబర్ 26)

ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో రేషన్ మాఫియా నానాటికి పెచ్చు మీరుతున్న రేషన్ అక్రమాలపై స్థానిక అధికారులు చూడాల్సింది పోయి అక్రమ రేషన్ బియ్యం దందాను పట్టుకోవడంలో ఎక్కడో సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉన్నతాధికారులు రంగంలోకి దిగుతున్నారే తప్ప స్థానిక అధికారులు మాత్రం జరుగుతున్న రేషన్ అక్రమ దందాపై నియంత్రించడంలో విఫలమయ్యారని సివిల్ సప్లై అధికారుల డొల్లతనం అధికారులకే తెలియాలని (తరువాయి 4లో...)



# పేదల నోట్లో మట్టి

స్థానిక కార్డుదారులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని మూడు మండలాలు అయినటువంటి ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలలోని చౌకదుకాణల డీలర్లు కార్డుదారుల నుండి అక్రమ కొనుగోళ్లకు పాల్పడుతుంటే నియంత్రించాల్సిన స్థానిక సంబంధిత అధికారులు రేషన్ మాఫియా పడేసే తాయిలాలకు ఇంత భారీగా అక్రమాలు వెలుగు చూస్తుంటే వాటిపై తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అధికారులు కిన్నుమనటం లేదంటే నియోజకవర్గంలోని రేషన్ మాఫియాకు సంబంధిత అధికారులకు ఎలాంటి సత్సంబంధాలు ఎలా ఉన్నాయో ఇట్లే అర్థమవుతుందని ప్రజలు చెప్పుకుంటున్నారు.

**రేషన్ బియ్యం అక్రమాలు ఎక్కడి నుండి మొదలవుతున్నాయి అంటే**

ఎర్రగొండపాలెం రేషన్ గోడం నుండి ప్రతినెల 20వ తేదీ నుండి నెల చివరాంతం వరకు చౌక దుకాణాలకు నిత్యవసర సరుకులు సరఫరా చేస్తారు. నిత్యవసర సరుకులు రవాణా చేసే లారీల నుండే కొంత నిత్యవసర సరుకులు మాత్రమే చౌక దుకాణాలకు సరఫరా చేసి సింహ భాగాన్ని రేషన్ మాఫియాకు దారి మల్లిస్తున్నారని నియోజకవర్గంలోని ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.

ఈ తంతుపై రేషన్ దుకాణాలకు గోడం నుంచి సరఫరా అయ్యే దగ్గరనుండి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రూట్ ఆఫీసర్‌గా గత ప్రభుత్వాలలో పర్య వేక్షించేవారు.

**అలాంటిది ఇప్పుడు అలా కాకుండా పర్యవేక్షణ సరఫరా చేసేది లారీ డ్రైవర్ కావడంతో**

రేషన్ మాఫియా ముందుగానే డీలర్లకు కొంత డబ్బులను ముట్టజెప్పి ఆ డబ్బులు తాలూకు రేషన్ బియ్యాన్ని చౌక దుకాణాలకు సరఫరా అయ్యే టైంలోనే సింహభాగాన్ని రేషన్ మాఫియాకువిక్రయించి కొద్దిపాటి నిత్యవసర సరుకులు అయినటువంటి రేషన్ బియ్యాన్ని చౌక దుకాణాలకు సరఫరా చేస్తున్న వైనం అటు రేషన్ మాఫియాకు, గోడౌన్ డి.టీ.కి చౌక దుకాణాల డీలర్లకు మాత్రమే ఆంతర్యం తెలుస్తుందని నియోజకవర్గంలోని పేదలైన కార్డుదారులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు.

**ఈ రేషన్ మాఫియా అక్రమాలకు అధికారులు చెక్ పెట్టాలంటే**

రేషన్ బియ్యం గోడం నుండి చౌక దుకాణాలకు నిత్యవసర సరుకులు సరఫరా అయిన వెంటనే సివిల్ సప్లై అధికారులు చౌక దుకాణాలపై పర్యవేక్షించి అక్రమాలకు పాల్పడిన డీలర్లపై చర్యలు చేపట్టినట్లయితే కొంతమేర రేషన్ మాఫియాకు చెక్కు పెట్టవచ్చని ప్రజల అభిప్రాయపడుతున్నారు. రేషన్ మాఫియా అక్రమాలపై మార్కాపూర్ సబ్ కలెక్టర్ సృష్టి సాధించి చౌక దుకాణాలపై విజిలెన్స్ అధికారులతో దాడులు నిర్వహించినట్లయితే జరుగుతున్న అక్రమాలకు చెక్కు పడేలా అధికారులను నియమించి చర్యలు చేపట్టి పేదలైన కార్డుదారులకు న్యాయం జరిగేలా చూస్తారని మార్కాపురం సబ్ కలెక్టర్ వైపు పేదలు మండలంలోని కార్డుదారులు ఎదురుచూస్తున్నారు.

# జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రజల మెడకు ఉరితాళ్లు

నుంచి అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో చేసిన విద్యుత్ కొనుగోళ్లలో జగన్ సర్కార్ ఎక్కడా పారదర్శకత ప్రదర్శించలేదని మంత్రి గొట్టిపాటి అన్నారు. విద్యుత్ కొనుగోళ్లను క్విడ్ ప్రోకో విధానం ద్వారా జరిపి, వచ్చిన ప్రజల సొమ్ము అంతా తాడేపల్లి ప్యాలెస్ తరలించారని ఆరోపించారు. కేవలం విద్యుత్ కొనుగోళ్లు మాత్రమే కాకుండా బొగ్గు కొనుగోళ్ల వ్యవహారం అంతా కూడా రహస్యంగానే జగన్ రెడ్డి, పెద్దిరెడ్డిలు నడిపించారని స్పష్టం చేశారు. వీరు అనుసరించిన విద్యుత్ విధానాల పాపమే నేడు ప్రజల మెడలకు సర్దుబాటు చార్జీల ద్వారా చుట్టుకుందని గొట్టిపాటి విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి బరితెగింపు దోపిడి కారణంగా గడిచిన ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. అంతేగాకుండా జగన్ రెడ్డి చేసిన పాపాల కారణంగా ప్రస్తుతం ఏపీ ప్రజల మీద 2023-24 సంవత్సరానికి గాను మరో రూ. 11,826.42 కోట్ల భారం పడుతున్నట్లు పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే ఈ మొత్తాన్ని డిస్కంలు ప్రజల నుంచి వసూళ్లు చేస్తామని ఈఆర్సీని కోరినా సంబంధీకులు వాయిదా వేస్తూ వచ్చారని చెప్పారు. చివరగా 2024 మార్చి నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేయాల్సి వస్తే... ఎన్నికల నేపథ్యంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి ఉంటుందని వాయిదా పర్వం కొనసాగినట్లు స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి గద్దె దిగిపోతూ కూడా తాను చేసిన దోపిడీని ప్రజల నుంచి వసూలు చేయాలని ఈఆర్సీని కోరడం ప్రజలు గమనించాలని కోరారు. గత ప్రభుత్వంలోనే ప్రజల నుంచి వసూలు చేయాల్సిన మొత్తాన్ని కమిషన్ వాయిదా వేస్తూ అక్టోబర్ లో నిర్ణయం తీసుకుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ కారణంగా జగన్ రెడ్డి చేసిన అక్రమ వసూళ్లు చంద్రబాబు నాయుడు హయాంలో కట్టాల్సి వస్తోందని గుర్తు చేశారు. జగన్ రెడ్డి హయాంలో తీసుకున్న అనాలోచితన నిర్ణయాలతోనే ప్రజలపై విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం పడిందని స్పష్టం చేశారు. ఇదెలా ఉంటే కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక సాక్షి తప్పుడు కథనాలను ప్రచురిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. పాపాలన్ని జగన్ అండ్ కో చేసి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాపాలకు పరాకాష్ట అయిన సాక్షి పత్రికను అడ్డంపెట్టుకుని తప్పుడు కథనాలను ప్రచురించడం మంచిది కాదని స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం







మర్రిపూడి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎపిఎంఐపి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం కింద రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా సన్నకారు, చిన్న కారు రైతులకు 90శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలను అందిస్తున్నామన్నారు. 2014-19సంవత్సర మద్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా బిందు సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించి డ్రిప్, స్ప్రింక్లర్లు, రెయిన్‌గన్‌లను సబ్సిడీతో ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. 5 ఎకరాల వరకు భూమి కలిగిన సన్న, చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సిడీతో, 5 నుండి 10 ఎకరాల భూమి కలిగిన రైతులకు 70 శాతం సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలను అందించడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. అలాగే 5 ఎకరాల వరకు భూమి కలిగిన సన్న, చిన్న కారు రైతులకు 70శాతం సబ్సిడీతో 5 నుండి 10 ఎకరాల భూమి కలిగిన రైతులకు 45 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్‌లను అందించడం జరుగుచున్నదని మంత్రి వివరించారు. ప్రకాశం జిల్లాలో దాదాపుగా 75 వేల ఎకరాలకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా బిందు సేద్యం పరికరాలను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 2931 మంది రైతులకు 3,227 హెక్టార్ల విస్తీర్ణంలో 33 కోట్ల 11 లక్షల రూపాయల రాయితీతో బిందు సేద్యం పరికరాలను ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇందులో కొండపి నియోజకవర్గంలో 124 మంది రైతులకు 131 హెక్టార్ల విస్తీర్ణంలో 94 లక్షల 41 వేల రూపాయల రాయితీతో బిందు సేద్యం పరికరాలను ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్రం ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ రోజున మన ప్రాంతంలో భూగర్భ జలాలు తక్కువగా వున్నాయని, అటువంటి పరిస్థితుల్లో భూగర్భ జలాలు తక్కువగా వున్న ప్రాంతాల్లో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించేలా డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహించడం జరుగుచున్నదన్నారు. భవిష్యత్తులో ఇంకా పెద్ద ఎత్తున మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలను అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం కాలంలో గోదావరి జిల్లాల్లో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు బకాయిలు వుంటే ఆ బకాయిలను కుడా చెల్లించడం జరిగిందని మంత్రి తెలిపారు. 2014-19 లో రైతు రథం కింద ఒక లక్షా 50 వేల రూపాయల సబ్సిడీతో రైతులకు ట్రాక్టర్లను మంజురు చేయడం జరిగిందని, గత ప్రభుత్వం కష్టమర్ హైరింగ్ సెంటర్ల ను పెట్టి ట్రాక్టర్లను మంజూరు చేయడంతో రైతులకు ఉపయోగపడే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిర్ణయించిన రేట్ల కు ఆ ట్రాక్టర్లను రైతులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి బిందు సేద్యం పరికరాలు అందించడం కోసం ఎంత డిమాండ్ వుంటే అంత సప్లయ్ చేసేందుకు ప్రభుత్వం ఇతోధికంగా ముందుకు వస్తున్నదని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకాలపై రైతులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించి ఆ పథకాలను సద్వినియోగం చేసుకొనేలా కృషి చేయాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఐపిపిడి రమణ, తహసిల్దార్ నరసింహం, ఎంపిడిఓ జగదీష్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం





పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం కొండపి నియోజకవర్గం, కొండపి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ వారి సహకారంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, అన్ని దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండపి సర్కిల్ పరిధిలో సీఐ, ఎస్‌ఐలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. పోలీసు సిబ్బంది, యువత స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 50 యూనిట్స్ రక్తాన్ని దానం చేయండి అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ సంస్థ ఆద్వర్యంలో ఈ రక్తదాన శిబిరంలో సేకరించిన బ్లడ్ యూనిట్స్‌లో 30 శాతం ఒంగోలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి పంపడం జరుగుతుందన్నారు. సేకరించిన బ్లడ్ యూనిట్స్‌లో 30 శాతం ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించడం పట్ల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలకు వచ్చే పేద వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని మంత్రి తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం పట్ల పోలీసు అధికారులను, సిబ్బందిని, యువతను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొండపి సిఐ సోమశేఖర్, కొండపి, పొన్నలూరు, మర్రిపూడి ఎస్‌ఐలు ప్రేమ్ కుమార్, హనూక్, రమేష్, పోలీసు సిబ్బంది, యువత, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ళ వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 26)**

హనుమంతునిపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ ఎలికావారిపల్లి గ్రామంలో తాళ్ళ వారి వివాహ వేడుకలో పాల్గోని నూతన వధువు తాళ్ళ భ్రమరాంబని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దాసరపల్లి సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,మండల ఎస్సి నాయకులు గురుప్రసాద్, కస్తాల బాలాజీ, నియోజకవర్గం ఎస్సి నాయకులు కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో అక్రమాల పై ఎమ్మెల్యే ఇంటూరి కలెక్టర్‌కు ఫిర్యాదు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 26)**

గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని పంచాయితీల్లో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు.. కందుకూరు నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొన్ని పంచాయతీలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యంగా వైసీపీ సర్పంచులు ఉన్న కొన్ని పంచాయతీలో శానిటేషన్ చేయకుండా, వీధిలైట్లు ,రోడ్లు వేయకుండా అధికారులు అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు దుర్వినియోగానికి పాల్పడ్డారని, పంచాయతీలో పనులు చేయకుండా ఎం బుక్స్‌తో రికార్డ్స్ చేయించుకుని బిల్లులు విత్ డ్రా చేయించుకుని పంచాయతీ నిధులు దారి మళ్ళించారని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పంచాయతీ పనులపై సమగ్ర విచారణ జరిపి నిధులను దారి మళ్లించిన అధికారులను, గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీ నాయకుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎమ్మెల్యే కోరారు.

## పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన మాజీ మంత్రి కాకాణి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)**



చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో చేస్తున్న మోసాలపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తలు, సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకులు, ప్రత్యేకించి పార్టీ కార్యకర్తలు, జగన్మోహన్‌రెడ్డి అభిమానులు, పార్టీ సానుభూతిపరులకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల తరఫున నిలబడి ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా చేసే పోరాటాలలో మీరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు ప్రారంభించిన దాదా

**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 26)**



కంభం 54వ బూతులో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అత్తర్ షైక్ హుస్సేన్ (దాదా) ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించిన పార్టీ భరోసా ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈసారి కార్యకర్తలకు ప్రమాద బీమా రెండు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచడం జరిగిందని , అదేవిధంగా మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే విద్య, వైద్యం, ఉద్యోగానికి కూడా భరోసా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 54 బూత్ కన్వీనర్ పి.నాగూర్ వలి ఖాన్, సయ్యద్ ఖాసిం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 26)**



మండలంలోని ఏనుగులదిన్నెపాడులో అచ్చమ్మ (60) విద్యుత్ షాక్‌తో శనివారం మృతి చెందింది. బట్టలు ఆరేస్తుండగా ఇంటి పక్కనే ఉన్న ఆవరణలో ఇనుప పైపుకి విద్యుత్ సరఫరా కావడం, ఆ పైపును ఆమె ప్రమాదవశాత్తు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే అచ్చమ్మ కుప్ప కూలింది. గమనించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# హలో మాదిగ చలో ఒంగోల్

## నవంబర్ 3న ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 26)**

హలో మాదిగ చలో ఒంగోలు నవంబర్ మూడో తేదీన మందకృష్ణ మాదిగ ఎస్సీ ( ఏ బి సి డి) వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకొని 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం పోరాడి తొలిసారిగా ప్రకాశం జిల్లాలోని ఒంగోలు పట్టణ నందు నవంబర్ మూడో తేదీన రాబోతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ కో ఇన్చార్జ్ జెపి రాజ్ మాదిగ పలు గ్రామాల్లో ఆ సభను జయప్రదం చేయడానికి ఈరోజు ఇమ్మడి చెరువు గ్రామాన్ని ఉదయం ఏడున్నర ప్రాంతంలో ఇమ్మడి చెరువు ఎస్సి మాదిగ పల్లె లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అక్కడున్న గ్రామ పెద్దలను ఆశ్రయించగా అయ్యా ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ మీటింగ్ కు అనేక ఉద్యమాల్లో ఈ గ్రామం పాల్గొనడం జరిగింది. తప్పకుండా ఆ కార్యక్రమానికి అందరము వస్తామని దాదాపు 50 మందికి తగ్గకుండా ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తామని వారు అనటం చాలా సంతోషకరంగా ఉందని వారికి గౌరవనీయులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాతపూడి నాని మాదిగ ఆ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె పోగు యోహాను మాదిగ,జుటికే సుధాకర్ మాదిగ,జుటికే జార్జి మాదిగ,జుటికే యోబు మాదిగ , పరిశ పోగు రాజు మాదిగ, జుటికే సాగర్ మాదిగ, జుటికే సునీల్ మాదిగ, జుటికే సురేష్ మాదిగ గ్రామము లో అందరు కలసి కట్టుగా వస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు.

# శ్రీనాథ్ గుప్తాకు “గౌరవ డాక్టరేట్ అవార్డు



(షణ్ముఖ వెలుగు, ఆదోని, అక్టోబర్ 26)
తమిళనాడు రాష్ట్రం హొసూరు పట్టణంలో ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారిచే 5లి హొటల్ హిల్స్ నందు “గౌరవ డాక్టరేట్” అవార్డు, సోషల్ సర్వీస్ క్యాటగిరిలో శనివారం ప్రధానం చేసారు. ఈ





అవార్డు మహోత్సవం మాస్టర్ విజయ్ ఫౌండర్, ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ, కే మనోహరన్ మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ శివమూర్తి, కిమ్స్ హాస్పిటల్, నాగఫణి సాయి , గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ మొదలగువారి చేతుల మీదుగా జరిగిందని యూనివర్సిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డాక్టరేట్ రావడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, శ్రీ కాకుబళ నగేష్ గారి సౌజన్యంతో చేసిన మెడికల్ క్యాంపు లతో , అవోపా, వామ్ టీం సభ్యుల సహకారంతో ఈ డాక్టరేట్ తనకు లభ్యమైందని వినోద్ గుప్తా ఇందుమూలంగా సవినయంగా తెలిపారు.

# ఉలవపాడు శాఖ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

## జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 26)
మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో శనివారం ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఉలవపాడు శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న రికార్డులను , పరిసరాలను పరిశీలించి అన్నీ బాగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయానికి



పరిపాలనా సంబంధమైన కొన్ని సూచనలు జారీ చేస్తూ మండల పరిధిలో గ్రంథాలయానికి రావలిసిన సెస్ తప్పనిసరిగా వసూలు చేయాలని,ధరావత్తు సభ్యులను ఎక్కువ మందిని చేర్చాలని, నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి గ్రంథాలయ పూర్తి సమాచారాన్ని అందులో ఉంచాలని, వచ్చే నెలలో జరగబోవు వారోత్సవాలకు పండుగ వాతావరణం కనిపించేలా అన్ని సిద్ధం చేసుకోవాలని ఉలవపాడు గ్రంధాలయ పాలకుడు డి.కోటేశ్వరావుకు తగు సూచనలు జారీ చేశారు.

# తూము వారి వివాహ మహోత్సవంలో వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 26)
కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు కాంట్రాక్టర్ తూము వెంకటకృష్ణారెడ్డి వివాహ మహోత్సవంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాను క్షయరహిత జిల్లాగా చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)



నెల్లూరు జిల్లాను టీ.బి (క్షయ)రహిత జిల్లాగా చేయడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి టీ.బి ఫోరం సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలో 2025 నాటికి టీ.బి నివారించడం తో పాటు ఒక్క మరణం జరగకూడదనే విజన్ తో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. టీ.బి వ్యాధి గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రజలు రెండు వారాలు మించి జ్వరము, దగ్గు ఉన్నవారు తప్పనిసరిగా కళ్లి పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆశా వర్కర్లు, . గ్రామీణ ప్రాంతాల్లో ఎ.ఎన్.ఎం లు కళ్లే శాంపిల్స్ తీసే టప్పుడు జాగ్రత్తగా నాణ్యమైన శాంపిల్స్ తీయాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు వుండే ప్రాంతాలలో, వసతి గృహాలు, పాఠశాలల లో ఉండేవారికి టీ.బి పరీక్షలపై దృష్టి పెట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ముందుగా జిల్లా క్షయ నివారణా అధికారి ఖాదర్ వలీ జిల్లాలో క్షయ వ్యాది నివారణకు తీసు కుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 64 శాతం బిసిజి టీకాలు వేసి మన జిల్లా ముందంజలో ఉన్నామన్నారు. క్షయ లక్షణాలు వున్న వారికి పరీక్షలు నిర్వహించి వైద్యం అందిస్తున్నామన్నారు.ప్రతి టి.బి.పేషెంట్ కు ట్రీట్మెంట్ కాలంలో నెలకు రూ.500 అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు టీ.బి కళ్లే పరీక్షలు చేయించాలని ఆయన సూచించారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఎక్కువ మంది ఒకే చోట ఉండడం వల్ల టీ.బి వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున అక్కడ కూడా వైద్య పరీక్షలు చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ భవాని మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కళ్లి పరీక్షలు పద్ధతి ప్రకారం తీసే విధంగా శిక్షణ ఇవ్వాలని ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాథ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో మూతబడిన పాడి, వ్యవసాయ, నీటిపారుదల శాఖలు

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)
జగన్ పాలనలో పాడి,వ్యవసాయ, నీటిపారుదల శాఖలు మూతబడ్డాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. మనుబోలు మండలంలోని వీరంపల్లి గ్రామంలో ఉన్న పశువైద్యశాలలో గోకుల్ మిషన్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మనుబోలు మండలంలోని వీరంపల్లి గ్రామంలో పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన గోకుల్ మిషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్ళ జగన్మోహన్ రెడ్డి హయాంలో పాడి పరిశ్రమను నిర్వీర్యం చేశారని,రైతులను ఆదుకోలేదన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా మళ్ళీ



అధికారంలోకి వచ్చిన వెంటనే పాడి పరిశ్రమను అభివృద్ధి లో ఉంచేందుకు పాడి రైతులకు 20వేల రూపాయలు విలువ చేసే మందులను ఉచితంగా అందజేయడం జరుగుతోందని తెలిపారు. గోకుల్ మిషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీతో పెద్దు నిర్మాణం కోసం ప్రభుత్వం అందజేస్తుందని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖామంత్రిగా కాకాణి చేసిందని శూన్యమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు నాగమణి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పండగలా టీడీపీ సభ్యత్వ నమోదు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)
నెల్లూరు వేదాయపాళెంలోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ప్రతి కార్యకర్త, అభిమాని సభ్యత్వం తీసుకోవాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. రూ.100తో టీడీపీ సాధారణ సభ్యత్వం పొందితే గౌరవంతో పాటు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన వారు రూ.లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం కూడా తీసుకోవచ్చన్నారు. నవంబర్ 21న సాగునీటి సంఘాల ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ వెంటనే డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలు జరుగుతాయి . ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు కూడా ఆరేడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. వైసీపీ పాలనలో జరిగినన్ని నేరాలు ఘోరాలు చరిత్రలో జరగలేదన్నారు. ప్రజలను బ్లాక్ మెయిలింగ్ చేసి జీవితకాలం వారికి బానిసలుగా బతకాలనే ఉద్దేశంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారన్నారు. దుర్మార్గమైన ఆ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. ఎవరూ కోరని రీసర్వేను వైసీపీ పాలనలో చేపట్టి రెవెన్యూ రికార్డులను తప్పుల తడకగా మార్చారన్నారు. ఆ తప్పులను సరిదిద్దడానికి మా ప్రభుత్వం ఊరూరా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. ఐదేళ్లుగా పశు సంపదను కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ ఊరూరా పశు వైద్య శిబిరాలు నిర్వహించి మేకలు, గొర్రెలు, పొట్టేళ్లు తదితర పశువులకు వేలాది విలువైన మందులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. 90 శాతం సబ్సిడీపై గోకులాలు, మినీ గోకులాలను మంజూరు చేస్తున్నామన్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం అమలు చేయబోతోందన్నారు. ఇరిగేషన్ లో చేపట్టబోతున్న ఓ అండ్ ఎం పనులను రైతులే పొంది పారదర్శకంగా చేయండన్నారు. ఓట్ల కోసం నోరు తెరిస్తే నా తల్లి, నా అక్క, నా చెల్లి, నా అవ్వ, నా తాత, నా అన్న, నా తమ్ముడు అంటూ జగన్మోహన్ రెడ్డి బీరాలు పలికాడన్నారు. ఇప్పుడు డబ్బుల కోసం సొంత తల్లి, చెల్లికే ద్రోహం చేస్తున్నాడన్నారు. సరస్వతీ పవర్ కంపెనీ ఆస్తులను 3 భాగాలు చేసి ఒక భాగం జగన్మోహన్ రెడ్డి, రెండో భాగం షర్మిలకు, మూడో బాగం బాధిత రైతులకు ఇచ్చి సెటిల్ చేసుకోవాలని జగన్మోహన్ రెడ్డికి సూచిస్తున్నామన్నారు.






# 28న మంత్రి ఆనంచే ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక

## అనంతసాగరం మండల కేంద్రంలో నిర్వహణ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)
అక్టోబర్ 28వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు అనంతసాగరం మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించుచున్న “ప్రత్యేక ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక” కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని విజ్ఞాపనలు స్వీకరిస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా ప్రజా విజ్ఞాపనలతో పాటుగా ఉపాధి అవకాశాలకు వేచి ఉన్న నిరుద్యోగ యువత వివరాలను కూడా నమోదు చేయుటకు జిల్లా స్కిల్ అండ్ డెవలప్మెంట్ అధికారి ఆధ్వర్యంలో జాబ్ కన్సల్టెన్సీ వారితో ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేయు ఏర్పాటు చేయబడి ఉందన్నారు. కావున మంత్రి వారి సూచనల మేరకు గ్రామస్థాయి, మండల స్థాయి తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులందరూ పాల్గొని కార్యక్రమ విజయవంతానికి మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

## పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 26)
మార్కాపురం పట్టణంలో శనివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాల్గొన్నారు. మొదటిగా శాసనసభ్యులు వారి పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని, వంద రూపాయలు చెల్లించి ప్రతి తెలుగుదేశం కార్యకర్త వారి కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందని, ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకోవాలని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో దాదాపు రూ.50 వేల పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దానికి ప్రతి ఒక్కరూ సహకరించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మౌలాలి, కౌన్సిలర్ నాలి కొండయ్య, సీనియర్ నాయకులు మొద్దు వెంకట్‌రెడ్డి, హరి బాబు, తాళ్లపల్లి సత్యనారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21వ పశుగణన సర్వే సరే, 2021 జనగణన సంగతేంటి?

- కుక్కల్ని, గాడిదల్ని లెక్కిస్తున్నారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల గణన మాత్రం చేయరు
- కోర్టులు, చట్టాలు బలహీనుల్ని కట్టడి చేసేందుకే బలమున్నోడిదే భారతదేశం
- దళిత నేత నీలం నాగేంద్రరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

దేశవ్యాప్తంగా 21వ పశుగణన చేపట్టిన కేంద్ర ప్రభుత్వం 2021లో జరగాల్సిన జనగణనను వాయిదా వేస్తోందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, జన గణన వాయిదాతో ఎస్సీ ఎస్టీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలోనే దేశంలోని పశువుల్ని, మనుషుల్ని లెక్కించేవారన్నారు. పశువుల్ని జాతుల వారీగా, మనుషుల్ని మతాల వారీగా, కులాల వారీగా లెక్కించారన్నారు. భారతదేశంలో చివరగా 1931లో కుల గణన జరిగిందన్నారు.స్వాతంత్రం వచ్చాక ప్రతి 10 ఏళ్ళకొకసారి మనుషుల జనాభాను, ప్రతి 5 ఏళ్ళకొకసారి పశువుల జనాభాను లెక్కించటాన్ని కేంద్ర ప్రభుత్వం జాతీయ కార్యక్రమంగా చేపట్టిందన్నారు. లోగడ పశు గణన లెక్కింపులో ఆవులు, గేదెలను మాత్రమే లెక్కించారని, ఈ దఫా కుక్కలు, గాడిదలు సహా 16 రకాల జాతుల్ని లెక్కించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. బీసీ అని చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వంలో ఓ 5 నెలలు గడిచాక, దేశంలో ఎన్ని కుక్కలు, ఎన్ని గాడిదలు ఉన్నాయో లెక్క ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ లు ఎంతమందో లెక్క తేలే పరిస్థితి లేదన్నారు. 2019 నుండి 2021 మధ్యకాలంలో దేశంలో సంభవించిన కరోనా సోకి రోడ్ల వెంబడి ప్రయాణిస్తూ మరణించిన ప్రజలెంత మందో చెప్పాలని సుప్రీం కోర్టు అడిగితే తన వద్ద లెక్కలు లేవని కేంద్రం చెప్పిందన్నారు. మరణించిన వ్యక్తుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వటం ఇష్టం లేని మోడీ ప్రభుత్వం తమ వద్ద లెక్క లేదని చెప్పటం, ప్రజల ప్రాణాల పట్ల లెక్క లేకపోవడమేనని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన తమ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని ఎస్సీ, ఎస్టీ, బీసీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినప్పుడు, రిజర్వేషన్ శాతాన్ని పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టుల్లో పిటిషన్లు వేసినప్పుడు, రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చెప్పి, దశాబ్దాల పాటు జనాభా దామాషాలో రిజర్వేషన్లు పెరగకుండా అడ్డుకున్న సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసిందన్నారు. అగ్రకులాల జనాభా లెక్కలు లేకుండానే, అగ్ర కులాల్లోని పేదలు ఎంతమందో గుర్తించకుండానే ఎకనామికల్లి



వీకర్ సెక్షన్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్లను సుప్రీంకోర్టు సమర్ధించిన విషయాన్ని కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలు గుర్తుంచుకోవాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు చదివాక కోర్టులు, చట్టాలు బలహీనుల్ని కట్టడి చేసేందుకేనని, బలమున్నోడిదే భారతదేశమని అర్ధమైందన్నారు. ఎస్సీ ఎస్టీలను సమూహాల వారీగా వర్గీకరిస్తే ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో, జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీలు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు, శాసనసభ నియోజకవర్గ స్థానాలు పెరుగుతాయన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ నిధులను జనాభా దామాషాకు తగినట్టుగా కేటాయిస్తారన్నారు. జనగణ జరిగితే ఎస్సీ ఎస్టీల ఎంపీ ఎమ్మెల్యే సీట్లు పెరుగుతాయని, ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించాల్సి వస్తుందని దళిత వ్యతిరేక, మనువాద మోడీ ప్రభుత్వం జనాభా లెక్కల్ని తీయడం లేదన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కోరుకున్న 400 స్థానాలు వచ్చినట్లయితే, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దుచేసి, కులాన్ని బట్టి మనిషికి విలువనిచ్చే మను ధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టే వారన్నారు. 400 సీట్లు వస్తాయనే ధీమాతో 2021 జనాభా లెక్కల్ని బిజెపి అడ్డుకుందన్నారు. రాజ్యాంగం మారితే ఎస్సీ ఎస్టీ ప్రయోజనాలను తగ్గించటం మనువాదుల ప్రధాన అజెండా అన్నారు. తాము ఆశించినట్టుగా 400 సీట్లు రాకపోవడంతో, జనగణనను జరిపించాలని ఎస్సీ ఎస్టీలు డిమాండ్ చేయకుండా, వారి దృష్టి మరల్చేందుకు ఎస్సీ ఎస్టీల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు వర్గీకరణ పేరుతో మోడీ ప్రభుత్వం అగ్గి రాజేసిందని నాగేంద్ర మండిపడ్డారు. మనువాద మోడీ ప్రభుత్వం ఎత్తుగడలను ప్రజలు అర్ధం చేసుకొని, జనగణన కోసం, కులగణన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు.

## తెలుగుదేశంలో పార్టీలో చేరండి

యువ నాయకుడు ఇండ్ల రామకృష్ణ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 26)

కనిగిరి పట్టణంలోని తుమ్మగుంట పంచాయతీలో శ్రీరంగాపురం, తుమ్మగుంట, నడింపల్లి, పరిసర ప్రాంత ప్రజలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని తుమ్మగుంట టిడిపి నాయకుడు ఇండ్ల రామకృష్ణ. తెలియజేశారు అమరావతి గ్రౌండ్లో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అధ్యక్షతన అమరావతి గ్రౌండ్ లోని సభ్యత్వం నమోదు కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆరు మండలాల నుంచి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సభ్యత్వం నమోదుపై కార్యకర్తలకు, నాయకులకు అవగాహన కల్పించారు.

## వాహన అప్లికేషన్‌లపై అవగాహన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)





రవాణా శాఖకు సంబంధించి వాహన్, సారధి పోర్టల్ నందు ఎల్ఎల్ఆర్ డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహన బదిలీలు, ఫైనాన్స్ నోటింగ్ అండ్ కాన్సలేషన్, ఇతర ఆన్‌లైన్ అప్లికేషన్‌కి సంబంధించి, ఇతర ఆన్లైన్ అప్లికేషన్స్ సంబంధించి గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు నందు గల (గుంటూరురీజియన్) ట్రైనింగ్ ప్రోగ్రాం క్విజ్ కాలేజీ వెంగమక్కపాలెం నందు ఎన్ఐసీ టీం వారి సహకారంతో రీజనల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ గుంటూరు, ఉపరవాణా కమీషనర్, ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్.శివరామ ప్రసాద్, జాయింట్ ట్రాన్స్పోర్టు కమీషనర్, గుంటూరు రీజియన్, ఆర్.సుశీల, ఉపరవాణా కమీషనర్, ప్రకాశం జిల్లా ఒంగోలు వారు , గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి పలువురు మోటార్ వాహన, సహాయ మోటార్ వాహన అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది, ఐదు జిల్లాల నుండి ఫైనాన్స్ వారు హాజరయ్యారు. ఎన్ఐసీ టీం శ్రీనివాస్, గంగాధర్, సోమేష్,విశ్వ, కృష్ణ బాబు వారు వాహన్ ఆన్లైన్ అప్లికేషన్స్ పై అవగాహన కార్యక్రమం ట్రైనింగ్ ఇచ్చారు.

## పీఎం సూర్యఘర్ సోలార్ కనెక్షన్లకు సబ్సిడీ, బ్యాంకు రుణ సౌకర్యం

జిల్లాలో పథకం అమలుకు 71 బృందాలు

విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

పీఎం సూర్యఘర్ కార్యక్రమంలో భాగంగా సౌర విద్యుత్ పథకం కింద విద్యుత్ కనెక్షన్ తీసుకునే వినియోగదారులకు సబ్సిడీతో పాటు బ్యాంకు రుణ సౌకర్యం అందిస్తామని ఎలక్ట్రికల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ శాఖ డీఈలు, వెండర్స్‌తో సోలార్ ఎనర్జీ వినియోగంపై వినియోగదారులకు అవగాహన కల్పించడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఈ మాట్లాడుతూ, ప్రతి ఇంటిని సూర్యఘర్ పథకంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లాలోని 71 సెక్షన్లలో 71 మంది సెక్షన్ ఆఫీసర్లు 150 మంది ఇతర సిబ్బంది బృందాలుగా ప్రతీ ఇంటికి వెళ్లి వినియోగదారులను చైతన్య పరుస్తారన్నారు. కిలోవాట్ పవర్ కోరుకునే వారికి రూ.30 వేలు, రెండు కిలోవాట్ పవర్ కోరుకునే వారికి రూ.60 వేలు, మూడు కిలోవాట్లు విద్యుత్ కావాలనుకునే వారికి రూ.78 వేలు సబ్సిడీ ఇస్తారన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో వచ్చిన వారి మిగులు విద్యుత్‌ను విద్యుత్ శాఖ కొనుగోలు చేసి బ్యాంకు అకౌంట్ కు ఆ సొమ్మును జమ చేస్తారన్నారు. సోలార్ కనెక్షన్ తీసుకున్న వినియోగదారునికి ప్రస్తుతం ఉన్న ఎనర్జీ మీటర్ స్థానంలో బైడైవర్షన్ మీటరును పెడతారన్నారు. లక్ష రూపాయలకు రూ.80 వేలు బ్యాంకుకు రుణం ఇస్తుందని, మిగిలిన రూ.20 వేలు కట్టిన వెంటనే కనెక్షన్ ఇస్తారన్నారు. కార్యక్రమంలో డీఈలు అబ్దుల్ కరీం, హరిబాబు, శ్రీనివాసులు, వెండర్స్, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుకొట్టు వారి పెళ్లిసందడిలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 26)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరంలో డబ్బుకొట్టు వారి పెళ్లి సందడి కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువు శ్రావణిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, డబ్బుకొట్టు రవి, డబ్బుకొట్టు శ్రీను, డబ్బుకొట్టు నిఖిల్, వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 26)

కనిగిరి పట్టణంలోని దొరువు బజార్లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపాలిటీ తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం పట్టణంలోని కొండ కింద కొలువైన అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలు చెట్లు పెరిగి, వ్యర్థాలతో నిండి ఉండడంతో మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా కొండపైన ఉన్న వాటర్ ట్యాంక్ నుండి నీరు లీకేజీ అవుతూ ఆలయ రహదారి పై ప్రవహిస్తూ బురదమయంగా మారడంతో రహదారిని, డ్రైనేజీ కాలువలను బాగు చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో భక్తులు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారని, వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీ తరఫున ఆలయానికి ఎటువంటి సహాయ సహకారాలు అందించాలన్న తామసిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పారిశుధ్య కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, రత్తయ్య, ఖాదరబాషా, అరుణోధర్, తదితరులు పాల్గొన్నారు







## తారు రోడ్డు పనులకు భూమిపూజ పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

ఒంగోలు నగరంలోని మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద తారు రోడ్డుకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు భూమి పూజ చేశారు. వీరితోపాటు గుంటూరుకు చెందిన ఎమ్మెల్యే గల్లా మాధవి కూడా భూమి పూజ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు అధ్వానంగా మారడంతో మంగమ్మ కాలేజీ జంక్షన్ నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు ఉన్న సర్వీసు రోడ్డుకు కోటి 30 లక్షలు రూపాయలతో తారు రోడ్డు పనులు కూడా ప్రారంభించారు.










# కలెక్టర్ చేతుల మీదుగా దత్తతకు బాలిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)
ప్రకాశం జిల్లా ఒంగోలు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆశ్రయం పొందుతున్న రామకోటమ్మ అనే ఏడు సంవత్సరాల బాలికను చీరాల ప్రాంతానికి చెందిన సుజిని అనే మహిళకు తాత్కాలిక ప్రాతిపదికన జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా శనివారం దత్తత ఇచ్చారు. సుజిని చీరాల న్యాయస్థానంలో క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



ప్రకాశం భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి, డి.సి.పి.ఓ. దినేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సి.ఎస్.ఆర్.యమ్.ఓ.గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మాధవీలత





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)
సిఎస్ఆర్ఎంఓగా డాక్టర్ మాధవీలత శనివారం ఒంగోలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నందు బాధ్యతలు స్వీకరంచడం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో, నూతన ప్రకాశం జిల్లాలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో వైద్య అధికారిగా, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారిణిగా 25 సంవత్సరములు విశిష్ట సేవలు అందించడం జరిగింది. కోవిడ్ సమయంలో చీరాలలో డాక్టర్ మాధవిలత చేసిన సేవలు కొనియాడదగినవి అని ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు, సూపరింటెంట్ డాక్టర్ దుర్గ దేవి, డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ నామినేని కిరణ్, డాక్టర్ శ్రీదవి, డాక్టర్ బి తిరుమలరావు, డాక్టర్ బాలాజీ నాయక్, వైద్య సిబ్బంది, డాక్టర్ మాధవిలత అభినందించారు.

# నిరుద్యోగ యువత ఉజ్వల భవితకు మంత్రి ఆనం ఆకాంక్ష




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో అక్టోబర్ 28 న అనంతసాగరం మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ సెల్ "క్యూఆర్ కోడ్ " ద్వారా, పీజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్ ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ మొదలు పెట్టారు. క్యూఆర్ కోడ్, పీజీఆర్ఎస్ ద్వారా నిరుద్యోగ యువత తమ పూర్తి వివరాలను నమోదు చేసుకుంటే, భవిష్యత్తులో వారి అర్హతల మేరకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత వివరాలు సేకరణ అనంతరం.. పలు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తూ మెగా జాబ్ మేళాకు కార్యాచరణ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఆనం రామనారాయణ రెడ్డి గొప్ప సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 60 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేపట్టాలి

## ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)
ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 60 వేలకు పైగా సభ్యత్వ నమోదు చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు స్థానిక శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు వెల్లడించారు. రెండేళ్ల క్రితం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గంలో 42 వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఎంపి మాగుంటతో కలిసి జనార్దన్ మీడియాతో మాట్లాడారు. 60 వేలకు పైగా సభ్యత్వ నమోదు సాధించేందుకు నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి తాను సభ్యత్వం తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు తనతోపాటు తన కుమార్తె అనీషాలక్ష్మి పార్టీ సభ్యత్వం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ నాయకత్వంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 60 లక్షల మంది సభ్యులను ఈ సంవత్సరం చేర్చుకోవాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయించిందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలకు సేవా కార్యక్రమాలు చేసే అవకాశం లభిస్తుందన్నారు. పార్టీ సభుత్వ నమోదు కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, తెలుగుదేశం నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, సింగరాజు రాంబాబు, తెలుగు మహిళా నాయకురాలు కె. కుసుమ కుమారి,రావుల పద్మజ, నిడమానూరి పావని, బోను దుర్గ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అపార్ ఐడీ రూపకల్పన ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)
అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడి రూపకల్పన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ఈ విషయమై శనివారం మండల విద్యాధికారులు, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళతో ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అపార్ ఐ.డీ. జనరేషన్ పురోగతిపై కలెక్టర్ ఈ సందర్భంగా సమీక్షించారు. అడ్మినిస్ట్రేషన్ రిజిస్టర్, ఆధార్ కార్డు, యుడైస్ లలో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ వివరాలు సరిపోలినట్లయితే వారికి వెంటనే అపార్ ఐ.డి. జనరేట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన డేటా మేనేజ్మెంట్ కోసం అపార్ ఐ.డీ. రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విధానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అపార్ ఐ.డి. జనరేట్ ప్రక్రియ అని వేగవంతం చేయాలని అధికారులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. కాగా యుడైస్ లాగిన్ ఎం.ఈ.ఓ.ల ఆధ్వర్యంలో ఉన్నదని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లాగిన్ ఇస్తే కొంత వెసులుబాటు ఉంటుందని ఈ సందర్భంగా పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా విద్యార్థుల పేర్లలో మార్పులు, పుట్టిన తేదీలో తప్పులను సరిచేయడానికి ప్రత్యేకంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. దీనిపై ఆమె స్పందిస్తూ లాగిన్ విషయమై విద్యాశాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీకి లేఖ రాస్తానని చెప్పారు. నవంబరు 14వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటినుంచే పాఠశాలల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ.కిరణ్ కుమార్, డిప్యూటీ డి.ఇ.ఓ.లు సామా సుబ్బారావు, చంద్రమౌళీశ్వరరావు, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, సమగ్ర శిక్ష అభియాన్ ఏ.ఎం.ఓ. రమేష్, డి.సి.ఇ.బి. కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# ఎయిడెడ్ స్కూల్స్ సెయింట్ పీటర్, సెయింట్ జోసెఫ్

## వైసిపి ప్రభుత్వం ఒత్తిడితోనే మూసివేయబడ్డాయి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)
దాదాపు 800 మంది నిరుపేదలకు విద్యను అందిస్తున్న స్కూల్స్‌ను రీ ఓపెన్ చేసేందుకు బిషప్ అనుమతి పత్రం ఇచ్చారు. దయచేసి వాటిని తిరిగి ప్రారంభించేలా చూడాలని కోరారు. జనవాణి ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టర్ ఓ ఆనంద్ తో జనసేన కిషోర్ భేటీ అయ్యారు. రూరల్ ప్రాంతంలో లేక్ వ్యూ కాలనీకి చెందిన డిఆర్డిఏ విఓ కలిపి దాదాపు 55 లక్షల పొదుపు సొమ్ముని కాజేశారు.వాటి రుణాలు బాధితులు తీసుకోలేదని లోను వాయిదా మొత్తం కట్టలేక ఇబ్బంది పడుతున్నామని కంప్లైంట్ ఇచ్చినా సీఐ గారు వారిపై చర్యలు తీసుకోలేదు.చర్యలు తీసుకోండి బాధితులకు న్యాయం చేయండి. సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ మూయ వద్దని గతంలో జనసేన పార్టీ తరపున నిరాహారదీక్ష చేయడం కూడా జరిగింది.సంత పేట,పొర్లు కట్టా కపాటి పాలెం నందు ఉన్న పనిచేసుకునే పేదలు ఉదయాన్నే పనులకు వెళ్తూ పిల్లల స్కూల్లో వదిలిపెడితే మధ్యాహ్న భోజనం కూడా అందించి సాయంత్రం పనులు నుంచి వచ్చేటప్పుడు వారిని తీసుకుపోవటం జరుగుతుంది...అందులో పనిచేసే సిబ్బంది కూడా పిల్లలు ఏటి వద్దన తిరిగి దుర్వసనాలకు లోనవ్వకుండా రోజూ హాజరు సరి చూసుకుంటూ చదువు నేర్పించేవారు... చుట్టుపక్క పరిసరాల్లో ఉచిత విద్యను అందించే ప్రభుత్వ స్కూల్స్ ఏవి లేనందున..బిషప్ గారు అనుమతి ఇచ్చినట్లుగా ఎన్నో దశాబ్దాలుగా విద్యనందించే సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్‌ను రీ ఓపెన్ చేస్తే పేదలకు విద్యను అందించిన వారమవుతామన్నారు. కారుణ్య నియామకం కింద విధుల్లో ఉండగా ఫిజికల్ గా డిజేబుల్ అయిన ఏఆర్ కానిస్టేబుల్ రమేష్ బాబు వారసులకు ఉద్యోగ వెసులబాటు కల్పించండన్నారు. మున్సిపల్ కార్మికులు, అధికారులు అల్లీపురం డంపు యార్డు వద్ద చెత్తతో ఇబ్బంది పడుతున్నారని వైసీపీ ప్రభుత్వం సగంలో నిలిపివేసిన జిటిఎస్, బయో మైనింగ్ విధానాలను అమలుపరిస్తే కొంత వెసులుబాటు జరుగుతుందని, వాటినే క్రమబద్ధీకరించాలన్నారు. అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలెక్టర్ ఓ ఆనంద్‌ను కలిసి చర్చించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నూతనంగా వచ్చిన డీఈవోకి కూడా ఈ విషయాన్ని తెలియజేయండన్నారు. త్వరితగతిన దగ్గర్లో ఏ ప్రభుత్వ స్కూలు లేదని మీరు తెలిపి ఉన్నారు. కాబట్టి త్వరితగతిన ఈ స్కూల్ రీఓపెనింగ్ కి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పొదుపు మహిళల పట్ల జరిగిన అవినీతి గురించి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇచ్చే వెసులుబాటు ఉంది కలెక్టరేట్‌కి ఆ ఫైలు వచ్చి ఉన్న యెడల పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ వేస్ట్ ఎనర్జీ సిస్టం త్వరలో అందుబాటులో తెస్తున్నారని. కార్మికుల లేమి వలన కూడా ఈ రకంగా ఈ రకమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని. మంత్రిగారు త్వరలో వీటన్నిటికీ పరిష్కార మార్గాలను చూపించి మోడల్ సిటీ గా నెల్లూరు ను తీర్చిదిద్ద బోతున్నారని తెలిపారు. ఎక్కువ సమయం కార్యాలయంలోనే గడుపుతూ ప్రజా సమస్యలను, ప్రజాప్రతినిధులకు అందుబాటు లో ఉంటూ సత్వరమే పరిష్కార మార్గాలు అందిస్తున్న కలెక్టర్‌కి అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఫిర్యాదు అందిన వెంటనే సత్వరమనే సత్వరమే ప్రజల సమస్యలు తీరుస్తున్న ప్రజా ప్రతినిధులకు కూడా అధికారులకూ గునుకుల కిషోర్ అభినందనలు తెలిపారు..



# అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ)తో మర్యాద పూర్వక భేటీ



(షణ్ముఖ వెలుగు, గుంతకల్లు టౌన్, అక్టోబర్ 26)
ఉమ్మడి అనంతపురం జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీతో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మర్యాద పూర్వక భేటీ అయ్యారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఉదయశ్రీకి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది గీతాంజలి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కావలి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)
కావలి టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. లక్ష రూపాయలు కట్టి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌లు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్నారు టిడిపి నాయకులు, కార్యకర్తలు. సభ్యత్వ కార్యక్రమానికి టిడిపి శ్రేణులు భారీగా హాజరయ్యారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కావలిని అగ్రగామిగా నిలపాలన్నారు. ప్రభుత్వ పథకాలపై వైసిపి వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. 4 నెలలుగా ఉచిత ఇసుక ఇచ్చేందుకు అనేక రకాల విధానపరమైన సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. మట్టి, ఇసుక, గ్రావెల్ మాఫియా నడిపింది వైసీపీనేనన్నారు. టిడిపి కార్యకర్తలు వ్యాపారం చేసి ఉంటే జిల్లాలో ఇసుక కొరత ఉండేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యకర్తలకు ఒక వరమన్నారు. జనవరి నుండి కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. బీద రవిచంద్ర సహకారంతో నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.

# 38వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు 38వ డివిజన్లో గల సమతా నగర్ సచివాలయ పరిధిలో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా 38వ డివిజన్ కార్పొరేటర్ ఆ డివిజన్లో గల ప్రధాన సమస్యలైన కాలువలు మరియు తాగునీటి సరఫరా గురించి కమిషనర్‌కు వివరించారు. అనంతరం సచివాలయ పరిధిలోని కర్నూల్ రోడ్డులోని ప్రధాన కాలువ ను పరిశీలించి, అక్కడ మెయిన్ రోడ్ నుంచి అడ్డ రోడ్లకి వెళ్లే జంక్షన్స్ దగ్గర ప్రస్తుతము ఉన్న పైప్ కల్వర్ట్ లను తీసివేసి కాంక్రీట్ కల్వర్ట్ లను ఏర్పాటు చేయటానికి అంచనాలు తయారు చేయాలి అని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అలానే ప్రధాన కాలువ అనేక మలుపులు తిరిగి ఉండటం గమనించి, ఆ ప్రాంతం మొత్తం కూడా వెంటనే సర్వే చేసి లిమిట్ ఎక్కడ దాకా ఉందో మార్క్ చేపించి, కాలువ మీద ఉన్న ఆక్రమణలు తీసివేసే విధముగా చర్యలు తీసుకోవాలి అని టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సూచించారు. కర్నూల్ రోడ్ నందు గల హెూటల్స్ వారు వారి వ్యర్థాలను డైరెక్ట్ గా కాలువలో విడుదల అవకుండా సానిటరీ సిబ్బందికి ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని శానిటరీ విభాగం వారికి ఆదేశాలు




ఇచ్చారు. కొన్నిరోజుల క్రితం వచ్చిన వర్షాలకు కర్నూల్ రోడ్ లో నీరు నిలిచిఉండటానికి కారణం కాలువను ఆక్రమించి వాటి మీద ఆక్రమణలు వల్ల నీరు సరిగా కాలువ లోకి పోకుండా రోడ్ మీద నిలిచి ఉంది అని, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సర్వే చేసి మార్క్ చేసిన యెడల ఆయా ఆక్రమణలు తొలగించటానికి చర్యలు తీసుకోవటం జరుగుతోంది అని తెలిపారు. అనంతరం సమతా నగర్లో ని స్థానిక మహిళలు వారికీ తాగునీరు సరిగా ఇవ్వటం లేదని, అక్కడే ఉన్న అపార్ట్మెంట్ వారికీ ఎక్కువగా ఇస్తున్నారు అని దీని గురించి సంబంధిత అధికార్లకు చెప్పిన కూడా ఏమి ఉపయోగం లేదు అని తెలుపగా, దేనికి స్పందించిన కమీషనర్ సంబంధిత వాటర్ వర్కర్స్ మరియు టర్న్ క్లోక్ కి వివరణ ఇవ్వవల్సినిదిగా ఆదేశాలు ఇచ్చారు. అలానే వెంటనే ఆ సమస్యను పరిష్కారించి అందరికి త్రాగు నీరు సరఫరా యేవిధముగా చర్యలు తీసుకోవాలి అని ఎంఈకి ఆదేశాలు ఇచ్చారు. అలానే సమతా నగర్‌లో జరుగుతున్నా ఇంజనీరింగ్ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమీషనర్‌తో పాటు, 38వ డివిజన్ కార్పొరేటర్ , 38వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు , ఎంఈ, ఏఈ,టీపీఎస్, ఎస్ఎస్, ఎంహెచ్‌వో , సమతా నగర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాల ఆచరణతోనే ప్రజాస్వామ్య విజయం

## పుస్తకావిష్కరణ వేడుకలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్దిరెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనదేనని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్దిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలు జిల్లా కోర్టు సముదాయంలోని ఆయన కార్యాలయంలో, ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు అనిశెట్టి సాయికుమార్ రచించిన' ప్రజాస్వామ్య ప్రస్థానం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. న్యాయవాది, జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వం వహించి నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ అన్ని వర్గాల పౌరుల రక్షణకు మన చట్టాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమానులేనని, సమానత్వ సాధన కోసం ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా ఉపకరిస్తుందో ఈ పుస్తకంలో సాయికుమార్ సమగ్రంగా చర్చించారని అన్నారు. మరొక మాజీ స్పెషల్ ప్రాసిక్యూటర్ పివిఆర్ రాఘవరావు మాట్లాడుతూ చట్టాల ఆచరణలో పోలీసులు న్యాయమూర్తుల పాత్రలు గురించి కూడా విశేషంగా వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది డీఎస్కే చక్రవర్తి, ఆడే రామ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో గొడుగులు, చాపలు, ప్లాస్టిక్ బాక్సులు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 26)







పొదిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో హబీబుల్లా బిగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు గొడుగులు, చాపలు, ప్లాస్టిక్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఎంఈఓ ఎం శ్రీనివాసులు, ఎంపీడీవో శోభన్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాసులు, ఆర్టీసీ డిఎం జే సుందర్రావు, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, మాజీ సర్పంచ్ ఎస్ కే జిలాని, అడ్వకేట్ షబ్బీర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పార్థసారథి, బండి అశోక్, బీవీ రెడ్డి, ఎస్బిఐ మేనేజర్ సాహు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునీల్ గుప్తా, గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ కరిమున్ బి, రబ్బాని మౌలానా, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, రిటైర్డ్ ఎంఈఓ కె యలమందరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ ఎంసి హెచ్ సుబ్బారావు, తదితరులు పాల్గొని హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గత ఆరు సంవత్సరముల నుండి పొదిలి మండల, పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చైర్మన్ కరిముల్లా బేగ్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మీ ద్వారా ఇంకా జరగాలని ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు మీ కుటుంబానికి ఉండాలని పలువురు వక్తలు, ప్రముఖులు కొనియాడారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 26)

నెల్లూరు పట్టణంలోని మాగుంట లేఔట్ లో విపిఆర్ నివాసంలో అనారోగ్య బాధితులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి శనివారం చెక్కులు పంపిణీ చేశారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని కోవూరుకు చెందిన నాగేశ్వరరావుకు రూ.8 లక్షలు, షేక్ కుద్దీద్‌కు రూ.23,920లు, ఇందుకూరుపేటకు చెందిన శ్రీరామ్‌కు రూ.4,00,689 లు, రాజేశ్వరమ్మకు రూ.28,200లు, బుచ్చికి చెందిన వెంకటేశ్వర్లకు రూ.61,572, కొడవలూరుకు చెందిన ఆదిశేషయ్యకు రూ.66,713ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అక్రమంగా నిల్వ ఉంచిన గోవా మద్యంపై ఎక్సైజ్ అధికారుల దాడి




(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 26)

ప్రకాశం జిల్లా కంభం పట్టణంలో బజాజ్ రికవరీ ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి మధుప్రియ లాడ్జి వెనుక తన ఇంట్లో అక్రమంగా గోవా మద్యం నిల్వ ఉందన్న సమాచారంతో ఎక్సైజ్ శాఖ అధికారులు శనివారం దాడిచేసి అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుంచి 50 (750 ఎంఎల్) ఫుల్ బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకే గోవా నుంచి మద్యం దిగుమతి చేసుకుని స్థానికంగా అమ్మేందుకు వ్యక్తి ప్రయత్నిస్తున్నట్లుగా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఆ వ్యక్తి పై కేసు బైండోవర్ చేసి రిమాండుకి పంపిస్తామని ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ కొండారెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాలయ్య, కంభం ఎక్సైజ్ సిఐ కొండారెడ్డి, కంభం, మార్కాపురం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న మరో ద్విచక్రవాహనం - వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 26)



ద్విచక్ర వాహనాన్ని మరొక ద్విచక్ర వాహనం వెనుక నుంచి వచ్చి ఢీకొని ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన పెద్దారవీడు మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంట సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దారవీడు మండలంలోని బోడి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటరెడ్డి( 50) భార్యాభర్తలిద్దరూ హనుమాన్ జంక్షన్ కుంట నుంచి బోడి రెడ్డి పల్లె గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ నేపద్యంలో మార్కాపురం నుంచి హనుమాన్ జంక్షన్ కుంటకు వస్తున్న వాహనం దుగ్గెంపూడి వెంకటరెడ్డిని వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా వెంకటరెడ్డికి గాయాలయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ఎర్రగొండపాలెం మన్నే రవీంద్ర ప్రైవేట్ హాస్పటల్ తరలించారు. ఇక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలిస్తుండగా మార్గమధ్యలో వెంకటరెడ్డి మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాధితులకు సీఎం సహాయ నిధి అందించిన మంత్రి గొట్టిపాటి




(షణ్ముఖ వెలుగు, సంతమాగులూరు, అక్టోబర్ 26)

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫారసుతో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న 24మందికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.16,39,015ల చెక్కులను, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమైన అద్దంకి నియోజకవర్గంలోని చికిత్సకి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.9,50,200లు వెరసి రూ.25,89,215 ల చెక్కులను శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 26)

పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీ బలోపేతంలో కార్యకర్తలే కీలకమన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటూ వారి అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి చంద్రబాబు పాలనలో జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు సభ్యత్వ నమోదులో ముమ్మరంగా పాల్గొనాలన్నారు. సభ్యత్వ నమోదును ఓ పండుగలా నిర్వహించాలన్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కనిగిరి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. కనిగిరి అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, వెంగయ్య, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, వేమూరి రామయ్య, తమ్మినేని శ్రీను, నంబుల వెంకటేశ్వర్లుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, గౌడ్, ఎంపిటిసి సభ్యులు బొల్లా నరసింహారావు, జంషీర్, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నీతి, నిజాయితీకి రోల్ మోడల్ మా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 26)

మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నీతికి నిజాయితీకి రోల్ మోడల్ అని పల్నాడు జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ అన్నారు. ఆంధ్రజ్యోతి పేపర్‌లో వచ్చిన కథనాన్ని తీవ్రంగా ఖండించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మాచర్లలో బెదిరింపులు, దౌర్జన్యాలు, దుర్మార్గాల గురించి అన్ని పేపర్లలో వ్రాసి వ్రాసి అలవాటు అయినట్లు ఉంది. అయితే మాచర్ల ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గెలిచిన మరుక్షణమే మాచర్ల నియోజకవర్గంలో ఉన్న అవినీతి,దోపిడి,దుర్మార్గాలు, బెదిరింపులు కూడా మాచర్ల ప్రాంతం నుంచి పారిపోయినవి అని చెప్పారు. జూలకంటి బ్రహ్మారెడ్డి ని చూస్తే అవినీతి కూడా కనుమరుగు అయిందన్న విషయం పేపర్లో మీవ్రాసిన, వ్రాపించిన అజ్ఞాతవాసి తెలుసుకోవాలని హితవుపలికారు.అనంతరం ఆయన గతం గుర్తు చేస్తూ మాచర్ల నియోజకవర్గ ప్రాంతానికి జూలకంటి వారి కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని, మా ఎమ్మెల్యే నాన్న పల్నాటి పులిగా పేరుగాంచిన కీర్తిశేషులు జూలకంటి నాగిరెడ్డి దగ్గర నుంచి, అమ్మగారైన దుర్గాంబ పరిపాలనలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పరిపాలించిన ఘనత జూలకంటి కుటుంబం వారికి దక్కుతుంది. అందుకే నీతి, నిజాయితీ గల కుటుంబం నుంచి వచ్చినవారు కాబట్టి జూలకంటి బ్రహ్మారెడ్డి 2024 ఎన్నికలలో "నిజాయితీ"ని ఆయుధంగా చేసుకొని మాచర్ల నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని మెజారిటీని పొందిన ఘనత జూలకంటి బ్రహ్మారెడ్డికి మాత్రమే దక్కినది .అందుకేనేమో ఈరోజు ఆంధ్రజ్యోతి పేపర్లో మా ఎమ్మెల్యే గురించి తప్పుడు కథనాలు రాయటం వినటానికి మాచర్ల ప్రజలకు వింతగా ఉంది అని అన్నారు. మీరు చెప్పిన వైన్స్ లైసెన్స్ వారిని బెదిరించటం, అక్రమ రేషన్ తరలింపు, గుట్కా, గ్రానైట్ లారీల నుండి డబ్బులు వసూలు వంటివి, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని మాచర్ల నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెప్తారు. కానీ ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వం సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు అని అజ్ఞాతవాసి గుర్తుంచుకోవాలని సూచించారు.

## గుడికి తాళం వేసిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 26)

మండలంలోని కొండేపల్లి గ్రామంలో గల ఎల్లమ్మ తల్లి దేవస్థానానికి తాళం వేశారు. మొదటి వార్షికోత్సవ కార్యక్రమం మీరు ఎలా చేస్తారు అంటూ బెదిరించి భయాందోళనకు గురి చేస్తున్నారని ఒక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అధికారంలో ఉంది మా పార్టీ ఊరుకునేది లేదు అంటూ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పరిశినేని వెంకటస్వామి, పర్సినేని శీను, పర్శినేని రమణ వీళ్ళ కుమారులు అల్లుళ్ల పరిసినేని కాశీరావు, పరిశినేని శీను, పరిసినేని సుబ్బరాయుడు, పరిశినేని కాశీ వెంకటేశ్వర్లు, అంజి, చెంచయ్యలు బెదిరిస్తున్నారని మరో వర్గం నాయకులు చెబుతున్నారు. కొండేపల్లి లోని వాల్మీకి కులస్తులు నవంబర్ 3 న కలిసికట్టుగా పండగను చేసుకుందామని వారిని కోరినా వారు స్పందించడం లేదంటూ గ్రామస్తులు ఆరోపించారు.

# ఒంగోలు నగరంలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ అమలు తీరును స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరనే లక్ష్యంగా
### నగరంలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన పోలీసులు
### ట్రాఫిక్ నియమాలు పాటించండి...
### రోడ్డు ప్రమాదాల బారిన పడకండి
### ఒంగోలు టౌన్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు
### ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టరీత్యా చర్యలు తప్పవు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ దృష్ట్యా తీసుకునే చర్యల్లో భాగంగా వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా, రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు నగర పరిధిలో 61 ప్రధాన ఏరియాలతో పాటు ముఖ్య కూడళ్ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది శనివారం ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. (ఈ డ్రైవ్ లో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, ఇద్దరు డిఎస్పీలు, 10 మంది సీఐలు, 40 మంది ఎస్ఐలు, సిబ్బంది సుమారు మొత్తం 500 మంది) సరైన లైసెన్స్, రిజిస్ట్రేషన్, పత్రాలు లేనివి, ఇన్సూరెన్సు, మాడిఫైడ్ సైలెన్సర్లు, మైనర్ డ్రైవింగ్, త్రిపుల్ రైడ్, ఇన్సూరెన్సు, నంబర్ ప్లేట్లు లేని, ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న 795 వాహనాలను తనిఖీ చేసి పలు వాహనాలకు చలానా సీజ్ చేయటం, 45



ఆటోలు పట్టుకోవటం జరిగింది. నెంబర్ ప్లేట్లు సరిగా లేని సుమారు 900 బైకులకు నెంబర్ కనిపించే విధంగా బైకులకు ప్లేట్లను ఏర్పాటు చేయించారు.ఈ డ్రైవ్ లో రెండు దొంగ బైకులను పట్టుకోవటం గమనార్హం. ఈ స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న సమయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అద్దంకి బస్టాండ్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్, చర్చి సెంటర్, మామిడిపాలెం మరియు మంగమూరు జంక్షన్ ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ఎన్‌ఫోర్స్‌మెంట్ తీరు మరియు ట్రాఫిక్ సమస్యలను ప్రత్యేక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేసారు. ఒంగోలు టౌన్‌లో ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముఖ్యమైన కూడలల్లో ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కాకుండా ముఖ్యంగా స్కూలు, కాలేజీ విద్యార్థులు వెళ్ళు సమయంలలో కూడా ట్రాఫిక్ సమస్య రాకుండా క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అత్యంత అవసరమని, రహ దారులపై ద్విచక్రవాహనాలు నడుపుతున్నవారు తప్పనిసరిగా వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎక్కువ స్పీడ్ తో వెళ్లరాదని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియచేసారు. వాహనాలతో కేవలం మన ప్రయాణం సులభతరం చేసుకోవడమే కాకుండా, రహదారి భద్రతా నియమాలు పాటిస్తే చాలు, మానవ జీవితాలను కూడా కాపాడవచ్చన్నారు. ఒక వైపు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేస్తూనే, పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారికి ఈ-చలానా ద్వారా జరిమానా విధిస్తూ, రోడ్డు భద్రత గురించి మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలు అందరు తప్పక పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనదారులు వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలుంటాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. నగరంలో ఎలాంటి అంతరాయం లేని ట్రాఫిక్ వాతావరణం కల్పించేలా ప్రణాళికబద్ధ చర్యలు తీసుకుంటు న్నామని, దానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ తనిఖీలో జిల్లాలోని ఏ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్‌కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## నా మీద వచ్చిన ఆరోపణల పై విచారణ జరిపించండి

### - ముఖ్యమంత్రికి యువనేత నారా లోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి లేఖ

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 26)



మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి టిడిపి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ నా మీద ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి నేను దోషిగా తెలిస్తే చర్యలు తీసుకోవాలంటూ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ పెద్దలకు లేఖ రాసినట్లు తెలిపారు. శనివారం మాచర్ల పట్టణంలో మాట్లాడుతూ పరిపాలన అనుమతులు లేని పనులలో అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేయటం ఎంతో బాధించిందని అన్నారు. నియోజకవర్గంలోని మేజర్ కాలువలు గడచిన ఐదు సంవత్సరాలలో మరమ్మత్తులు చేయకపోవడంతో అడవులను తలపించాయని తద్వారా చివరి భూములకు సాగునీరు అందకపోవటంతో మేజర్ మరమ్మత్తుల పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ స్వంత ఖర్చుతో పనులు చేస్తుంటే అవినీతి జరిగిందంటూ నిరాధార ఆరోపణ చేయటం రికార్డు అన్నారు. క్షేత్రస్థాయిలో విలేకరులు మేజర్ కాలువలను పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలియచేస్తే వాటిని సరి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రానైట్ లారీ ఒక్కటైన మాచర్ల నుండి తరలిపోయిందా అని ప్రశ్నించారు. నెలకు రెండు కోట్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చినప్పటికీ తాను ఆ ఆఫర్ ను తోసి పుచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తనకు నియోజకవర్గంలో ఏ లిక్కర్ షాపులోనైనా భాగం ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే మాచర్ల నియోజకవర్గం ప్రజలను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేస్తామని చెప్పానని అదేవిధంగా ప్రజలను స్వేచ్ఛాయుతంగా తమ జీవించే విధంగా చూస్తున్నామన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఏ ఒక్క వ్యాపారి వద్దనైనా ఒక్క రూపాయి తీసుకున్నానా అని ప్రశ్నించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులు బదిలీల వ్యవహారంలో ఏ ఒక్కరి వద్దనైనా రూపాయి తీసుకొని బదిలీలు చేశామా అని ప్రశ్నించారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఉన్నానని నియోజకవర్గంలో నిరంతరం అందుబాటులో ఉంటూ సాధ్యమైనంత వరకు కార్యకర్తలకు పనులు చేసి పెడుతున్నానని అన్నారు. గడచిన 20 సంవత్సరాలుగా వారు దోచుకున్నారు మనం కూడా అలాగే చేద్దాం అనుకుంటే వారికి మనకి తేడా లేదని కార్యకర్తలు సమయమును పాటించాలని అవకాశాలు వచ్చినప్పుడు పార్టీ సహకరిస్తుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది అన్నారు. కార్యకర్తలు అంచనాలు ఎక్కువగా ఉన్నాయని అందరికీ ఒకేసారి అవకాశాలు అందకపోవచ్చు అని దేవుడు కూడా అందరికీ ఒకేసారి అవకాశాలు ఇవ్వడని అన్నారు. నన్ను ప్రశ్నించే వారు నా వైపు కూడా ఆలోచించాలని ఇదే స్థానంలో మీరు ఉంటే ఏం చేస్తారని ప్రశ్నించారు మన దగ్గర అక్షయపాత్ర ఏమి లేదని అవకాశాలు వచ్చినప్పుడు పార్టీ కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని వారికి న్యాయపరంగా న్యాయం చేస్తుందని అన్నారు. మాచర్ల నియోజకవర్గం లో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయంటే అది మా కార్యకర్తల సంయమనం మాత్రమే అన్నారు. మీలాగా మేము కూడా వ్యవహరిస్తే వైసిపి నాయకులు కార్యకర్తలు రాష్ట్రాలు దాటి ఉండే పరిస్థితి వచ్చేదని అన్నారు. తనమీద చేయని అవినీతి ఆరోపణలు చేసి అగ్ని పరీక్ష పెట్టారని వారు వేసిన బురద కడుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఆరోపణల వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పార్టీవారేనా అవతలివారైనా సహించబోమని దీనిపై పూర్తిస్థాయి విచారణ జరగాల్సిందేనని అన్నారు. తనపై కావాలని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే సహించబోనని అన్నారు.

## ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 26)

ఒంగోలు నగరంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు నగరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు, నగరంలో కొన్ని టిం లుగా ఏర్పడి వాహనాలు ఆపి టూ వీలర్ కి సంబంధించిన పత్రాలు ను, లైసెన్సులను చెక్ చేసి, సరైన పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, బండికి సంబంధించిన కాగితాలు ఉండాలని పోలీసులు తెలిపారు.




## జేసీ అగ్రహారంలో బ్లీచింగ్ చల్లించిన అధికారులు




(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, అక్టోబర్ 26)

మండలంలోని జేసి అగ్రహారం పంచాయతీ కె మల్లపురం గ్రామం దిన్నె మీద కాలనీలో డెంగీ లాంటి విష జ్వరాల సూచనలు రావడంతో సర్పంచ్ అధికారులతో అప్రమత్తమై, అధికారులు ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్, శానిటైజర్, చేయించారు.

## ఎమ్మెల్సీ పిడుగు ప్రసాద్‌ను కలిసిన కొండపి జనసేన నేతలు



(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 26)

కొండేపి జనసేన నాయకులు ఎమ్మెల్సీ పిడుగు ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపోటములలో జనసేన పార్టీలో కీలక పాత్ర పోషించిన ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. ప్రధానంగా సింగరాయకొండ మండలంలో నెలకొన్న పార్టీ అంతర్గత వ్యవహారాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనబత్తిన రాజేష్, పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో అపాయింట్మెంట్ కావాలని కోరగా, దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ సందర్భంలో జనసేన కొండేపి సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు అయినాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్ ఉన్నారు.

## బాల, బాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్

### 2024-25కు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన దివేష్ యాదవ్




(షణ్ముఖ వెలుగు, గుంతకల్లు టౌన్, అక్టోబర్ 26)

స్థానిక పిఅండ్‌టి కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల గుంతకల్లు-2 నందు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి "దివేష్ యాదవ్" ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ 68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల ఎస్జిఎఫ్ అండర్ 14, 17 బాల బాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024 -25 కు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యార్థులలో క్రీడలపై ఆసక్తి అభిరుచి పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, దేశస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని అభినందించారు. విద్యార్థి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా కోఆర్డినేటర్ నాగభూషణం విద్యార్థిని అభినందిస్తూ, విద్యార్థులు అన్ని క్రీడలలోనూ, ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తిని పెంపొందింప చేసుకోవాలన్నారు. తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ఆరోగ్యకరమైన పోటీని ఎదుర్కొని, క్రీడల ద్వారా శారీరక మానసిక దృఢత్వాన్ని సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ జాన్, సీ ఇన్చార్జ్ ఖాదర్, ప్రైమరి ఇంఛార్జి హైమావతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని వారి తల్లిదండ్రులను అభినందించారు.